


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com


మంగళవారం 16 డిసెంబర్ 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 08

## వేధిస్తున్న
# మందుల కొరత

**చింతకొమ్మదిన్నె మండలంలో పశుపోషకుల అవస్థలు**




**చింతకొమ్మదిన్నె, మేజర్ న్యూస్:** చింతకొమ్మదిన్నె మండలం వ్యాప్తంగా పశువులకు అవసరమైన మందుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. ప్రభుత్వ సచివాలయాల్లో పశువైద్యులు, సహాయకులు ఉన్నప్పటికీ, గత సంవత్సరం కాలంగా ప్రభుత్వం నుంచి ఎలాంటి మందుల సరఫరా లేకపోవడంతో పశుపోషకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పశువైద్యశాలల్లో మందులు అందుబాటులో లేకపోవడంతో బయట నుంచి మందులు తెచ్చుకుంటేనే వైద్యం చేస్తామని కొంత మంది దిగువ స్థాయి ఉద్యోగులు చెబుతున్నారని పశుపోషకులు వాపోతున్నారు. అయితే, ఇలా వైద్యం చేయడానికీ లంచం తప్పనిసరిగా ఇవ్వాల్సిన పరిస్థితి ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో మండలవ్యాప్తంగా పశుపోషకుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఇప్పెంట సచివాలయంలో పనిచేస్తున్న అనిమల్ హస్బెండరీ అసిస్టెంట్‌పై అనేక ఆరోపణలు

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా
# వైసీపీ మహా ఉద్యమం

- కడప జిల్లాలో 4.80 లక్షల సంతకాలు - ప్రజల తీర్పుకు నిదర్శనం
- పేదల వైద్య విద్యను దోచుకుంటున్న కూటమి ప్రభుత్వం
- రాష్టంలో అన్నీ అమ్మేస్తున్న చంద్రబాబు
- ప్రజల కడుపు కొడుతున్న కూటమి ప్రభుత్వం
- పేదల పక్షపాతి జగన్ - ప్రజలకు అండగా వైయస్సార్సీపి
- వైసిపి జిల్లా అధ్యక్షుడు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి



**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం కడప జిల్లాలో ఘనంగా ముగిసింది, ఈ సందర్భంగా సోమవారం కడప నగరంలో జిల్లా వైసీపీ కార్యాలయం నుంచి హెడ్ పోస్ట్ ఆఫీస్ వరకు భారీ జనసందోహంతో ర్యాలీ నిర్వహించారు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైసీపీకి తమ మద్దతును స్పష్టంగా తెలియజేసి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏడు నియోజకవర్గాల్లో 4 లక్షల 80 వేలకుపైగా సంతకాలు సేకరించినట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు.**

**కడప, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్లకు పైగా సంతకాలు సేకరించడం ద్వారా ప్రజల ఆగ్రహాన్ని కూటమి ప్రభుత్వానికి తెలియజేశామని అన్నారు, ఈ సందర్భంగా రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు సంబంధించిన అన్ని రంగాలను ప్రైవేటీకరణ పేరుతో అమ్మేస్తోంది, ముఖ్యంగా వైద్య రంగాన్ని కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతోందన్నారు, మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తే పేద విద్యార్థులు డాక్టర్లు కావాలన్న కలను కోల్పోతారని ఇది నేరుగా పేదల కడుపు కొట్టడమే అని తీవ్రంగా విమర్శించారు, వైయస్సార్ రాజశేఖర రెడ్డి, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఆసుపత్రులను అభివృద్ధి చేశారని గుర్తు చేశారు, పేదల పక్షపాతి జగన్ మోహన్ రెడ్డి పేద విద్యార్థులు చదువుకుని వైద్యులవ్వాలనే ఉద్దేశంతో అనేక చారిత్రక నిర్ణయాలు తీసుకున్నారు, పేదలకు వైద్య విద్య దూరం కాకుండా పోరాడేది వైసీపీ నాయకులు మాత్రమే అన్నారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైసీపీ నాయకులు, కార్యకర్తలపై వేధింపులు, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు, అయినా ప్రజా సమస్యలపై వెనుకడుగు వేయబోమని, ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తామని అన్నారు, ప్రజల కళ్లముందే జరుగుతున్న మోసాలకు ప్రజలే త్వరలో తగిన తీర్పు ఇస్తారని తెలిపారు, ర్యాలీ జిల్లా పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమై ప్రధాన రహదారుల గుండా సాగి హెడ్ పోస్ట్ ..మిగతా 2పేజీలో

## పొట్టి శ్రీరాములు ప్రజల మదిలో
# చిరస్థాయిగా నిలిచారు



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేసి ప్రజల మదిలో చిరస్థాయిగా నిలి చిపోయారని జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో అమరజీవి పొట్టిశ్రీరాములు వర్ధంతి సందర్భంగా జిల్లా ఎస్.పి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, శ్రద్ధాంజలి ఘటిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని, 1952 డిసెంబర్ 15న ..మిగతా 2పేజీలో

## అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన
# పరిష్కారం చూపాలి

**జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి**



**కడప బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ ..మిగతా 2పేజీలో

## అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర అవతరణకు
# మూలపురుషుడు

**పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సభలో ఇన్చార్జి డిఆర్వో వెంకటేశ్వర్లు**



**కడప మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అవతరణకు మూలపురుషుడైన పొట్టి శ్రీరాములు సేవలు వెలకట్టలేని అని, తెలుగువారి హృదయాల్లో ఆయన అమరాజీవిగా నిలిచారని.. ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి ఏ. వెంకటేశ్వర్లు కొనియాడారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఐపీజీర్ఎస్ హాలులో అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సభ ఇన్చార్జి డిఆర్ఓ ఏ.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జ్ డిఆర్ఓఏ వెంకటేశ్వర్లుతో పాటు డిప్యూటీ కలెక్టర్ కిరణ్ కుమార్, జడ్పీ సీఈవో ఓబులమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంచార్జి డిఆర్వో మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం భారత చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిందన్నారు. సామాన్య కుటుంబంలో జన్మించి అనేక జీవిత సమస్యలను ఎదుర్కొన్న ..మిగతా 2పేజీలో



## జిల్లాలో సమగ్రంగా న్యూట్రిషనల్ కన్వర్జెన్స్
# పైలెట్ ప్రాజెక్టు సర్వే

**జిల్లా కలెక్టర్ డా. శ్రీదర్ చెరుకూరి**

**కడప, మేజర్ న్యూస్:** సాంకేతిక మద్దతు ద్వారా పోషకాహారం-వ్యవసాయ కన్వర్జెన్స్‌ను ప్రారంభించడం అనే పైలెట్ ప్రాజెక్టు కార్యక్రమ సర్వే జిల్లాలో సమగ్రంగా సాగుతోందని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీదర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యక్రమంలో.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లాలో.. అమలవుతున్న ENACTS పైలెట్ ప్రాజెక్ట్ సర్వే కార్యక్రమంపై ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ప్రాజెక్ట్ అసోసియేట్ స్మృతితో పాటు సంబందిత జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ..మిగతా 2పేజీలో

సూర్య
www.suryaa.com
KADAPA
కడప జిల్లా
మంగళవారం
16 డిసెంబర్ 2025

# వేధిస్తున్న మందుల కొరత

(మొదటి పేజీ తరువాయి)

వెల్లువెత్తుతున్నాయి. వైద్యం చేయాలంటే లంచం ఇవ్వాల్సిందేనని, రోజుకు రూ.1500 నుంచి రూ.2000 వరకు ఆదాయం లేనిదే ఇంటికి వెళ్లడని గ్రామాల్లో చర్చ సాగుతోంది. డబ్బులు ఇవ్వని పశుపోషకుల పశువులను చూడటానికే రావడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు.సకాలంలో వైద్యం అందక ఇటీవల కాలంలో ఆ పరిధిలో దాదాపు పది బర్రెలు, 30 దూడలు మృతి చెందినట్టు పశుపోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబ్బులు తీసుకుంటున్న విషయాన్ని ఎవరైనా ఫిర్యాదు చేస్తే, ఆ తరువాత తమకు వైద్యం చేయరనే భయంతో చాలా మంది మౌనం వహిస్తున్నారని తెలిపారు. కొందరు పశుపోషకులు వైద్యం ఆలస్యమైందని ప్రశ్నిస్తే, వారితో గొడవ పడటం, ఆపై అసలు పలకకపోవడం జరుగుతోందని ఆరోపిస్తున్నారు. ఫిర్యాదు చేసిన పశుపోషకులకు ఫోన్ చేసి బెదిరించడం కూడా అలవాటుగా మారిందని వాపోతున్నారు.ఈ అంశంపై నాగిరెడ్డిపల్లిలో పనిచేస్తున్న పశువైద్యుడిని చరవాణి ద్వారా సంప్రదించగా, మండలంలో సంబంధిత ఉద్యోగే సక్రమంగా పని చేస్తున్నాడని, అలాంటి వారినే ఇలా మాట్లాడితే అసలు పని చేయని వారి పరిస్థితి ఏమిటని ఎదురు ప్రశ్న వేయడం గమనార్హం. దీనిని బట్టి అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగిని వెనుకేసుకొచ్చే ప్రయత్నం జరుగుతోందని, దీని వెనుక మర్మం ఏమిటన్న అనుమానాలను పశుపోషకులు వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉండగా, పశువైద్యులు మాత్రం గత సంవత్సరం డిసెంబర్ నుంచి ప్రభుత్వం నుంచి ఎలాంటి మందుల సరఫరా లేదని, చివరకు సెలైన్ బాటిళ్లు కూడా అందడం లేదని చెబుతున్నారు. మెడికల్ ప్రతినిధుల ద్వారా ఉచితంగా లభించే మందులు తీసుకొచ్చి పశుపోషకులకు అందిస్తున్నామని వైద్యులు వివరిస్తున్నారు. మందులే లేనప్పుడు వైద్యం ఎలా సాధ్యమవుతుందన్న ప్రశ్న తలెత్తుతోంది. సమయానికి వైద్యుడు రావడం లేదని ఎవరైనా అడిగితే, ఏదో ఒక ఊరిలో వైద్యం చేస్తున్నానని చెబుతున్నాడని పశుపోషకులు వాపోతున్నారు. అలా వెళ్లే సమయంలో ఎక్కడికి వెళ్లారన్న వివరాలు నమోదు చేసే 'మూవ్‌మెంట్ రిజిస్టర్' ఉండాలి కదా అన్న సందేహాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రైతులు, పశుపోషకులకు మేలు చేయాలన్న ఆశయంతో ముందుకు సాగుతున్న సమయంలో, ఇలాంటి ఘటనల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందని స్థానిక నాయకులు చర్చించుకుంటున్నారు. మొత్తంగా మండలంలో పశుసంరక్షణ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమవుతోందని పశుపోషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి మందుల కొరతను తొలగించాలని, పశుపోషకుల నుంచి అక్రమంగా వసూలు చేస్తున్న డబ్బులు, అవినీతిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**వైద్యుని వివరణ:**

"మండలంలో ఇప్పెంటలో పని చేస్తున్న ఉద్యోగి మాత్రమే ఎంతో కొంత పని చేస్తున్నాడు. పని చేయని వారి పరిస్థితి ఏంటన్నదే ప్రశ్న. గత సంవత్సరం డిసెంబర్ నుంచి ప్రభుత్వం నుంచి మందులు రావడం లేదు. మెడికల్ ప్రతినిధుల ద్వారా ఉచితంగా వచ్చే మందులనే పశుపోషకులకు అందిస్తున్నాం" అని వైద్యులు తెలిపారు.


## జిల్లాలో సమగ్రంగా న్యూట్రిషనల్ కన్వర్జెన్స్ పైలెట్ ప్రాజెక్టు సర్వే..!

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ మెలిండా గేట్స్ ఫౌండేషన్ ద్వారా సమకూర్చే నిధులతో సాంకేతిక మద్దతు ద్వారా పోషకాలు అధికంగా ఉండే ఆహార పదార్థాల (లభ్యత, అందుబాటు మరియు పౌష్టిక సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి (సాంకేతిక మద్దతు ద్వారా పోషకాహారం-వ్యవసాయ కన్వర్జెన్స్‌ను ప్రారంభించడం) అనే పైలెట్ ప్రాజెక్టు జిల్లాలో సమగ్రంగా అమలు అమలు అవుతోందన్నారు. గ్రామాలన్నింటిలో పాలు, కూరగాయలు, ఇతర దిగుబడులను రైతులు పండించి మార్కెటింగ్ చేసి ఆదాయం పొందుతున్నారే తప్ప పౌష్టికాహారం ను వారు వినియోగించడం లేదన్నారు. ఈ కారణంగా గ్రామీణ స్థాయి పిల్లల్లో పౌష్టికాహార లోపం కారణంగా ఆరోగ్య సమస్యలు, అడపిల్లల్లో అనీమియా వంటి సమస్యలు ఎదురవుతున్నాయని ఐఎస్ బి సర్వే ద్వారా వెల్లడయినట్లు తెలిసిందన్నారు. ఈ న్యూట్రిషన్ కొరత కారణంగా ఎదురవుతున్న సమస్యలను గుర్తించి ఆ సమస్యలను అధిగమించేందుకు చేపట్టాల్సిన పరిష్కార మార్గాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఇందుకు గాను అనుబంధ శాఖల అధికారులు పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలోను, గర్భిణులు, బాలింతలకు అవసరమైన సంపూర్ణ పోషణకు అవసరమైన పోషక విలువలతో కూడిన ఆహార పంటల ఉత్పత్తిని పెంపొందించే దిశగా.. జిల్లాలో ఆయా శాఖలతో సమీక్షించి క్షేత్రస్థాయిలో.. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతులు, నగన్వాడీ కార్యకర్తలు తదితరులు ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం అవుతున్నారన్నారు. ENACTSలో రాపిడ్ రెస్పాన్స్ రీసెర్చ్ అనే ప్రత్యేక విభాగం ఉందని, ఇది జిల్లా స్థాయిలో వ్యవసాయం-పోషకాహార కలయికను తెలియజేయడానికి, ఆయా రంగాలకు మద్దతు ఇవ్వడానికి సకాలంలో, డిమాండ్-ఆధారిత, స్థల-ఆధారిత పరిశోధనలను చేయడానికీ రూపొందించబడిందన్నారు. అందుకు అనువుగా వ్యవసాయం-పోషకాహార విలువల పెంపుదల కోసం ప్రభావవంతమైన కార్యక్రమాలను రూపొందించడానికి, అందుకు తగిన వనరులను గుర్తించే ప్రాముఖ్యతను జిల్లా యంత్రాంగం గుర్తిస్తుందన్నారు. అందుకోసం స్వల్పకాలిక పరిశోధనను చేపట్టడడం జరిగిందని కార్యాచరణ, ఫలితాలు, విశ్లేషణ చేయడానికీ ప్రతినిధులకు సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, సవాళ్ళను, కొరతలను గుర్తించి వివరాలను అందివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రా నాయక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ మహేశ్వర కుమార్, సీఎన్ఎఫ్ డిపిఎం ప్రవీణ్ కుమార్, ఐసిడిఎస్ పీడి రమాదేవి, ఉద్యాన శాఖ, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా - వైసీపీ మహా ఉద్యమం

(మొదటి పేజీ తరువాయి)






ఆఫీస్ వద్ద ముగిసింది, అక్కడ మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం నియోజకవర్గాల నుంచి సేకరించిన సంతకాల పత్రాలను ప్రత్యేక వాహనాల్లో విజయవాడ తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయానికి తరలించారు. జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన ఈ ఉద్యమం ప్రజల్లో విస్తృత మద్దతు పొందిందని, వైసీపీకి ప్రజలు ఇంకా అండగా ఉన్నారని ఈ ర్యాలీ స్పష్టంగా నిరూపించిందని నాయకులు తెలిపారు, కార్యక్రమం మొత్తం ఉత్సాహభరితంగా, క్రమబద్ధంగా సాగి విజయవంతంగా ముగిసింది, ఈ కార్యక్రమంలో కమలాపురం నియోజకవర్గ ఇంచార్జి నరేన్ రామాంజుల రెడ్డి, కడప పార్లమెంట్ పరిశీలకుడు అజయ్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా, ఎమ్మెల్సీలు రామసుబ్బారెడ్డి, రామచంద్రా రెడ్డి, డీసీసీబీ చైర్మన్ గోవింద్ రెడ్డి, కడప మేయర్ పాక సురేష్, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ రెడ్డి, ఆర్టీసీ మాజీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జున రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, బద్వేలు కమలాపురం నియోజకవర్గాల పరిశీలకుడు రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, ఎస్ఈసీ సభ్యులు రాజోలు వీరారెడ్డి, మాసీమ బాబు, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, వైయస్సార్సీపి రాష్ట్ర కమిటీ సభ్యుడు సంబటూరు ప్రసాద్ రెడ్డి, వైయస్సార్సీపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఇస్మాయిల్, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## పొట్టి శ్రీరాములు ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచారు

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధన కొరకు పొట్టి శ్రీరాములు ఆత్మ బలిదానం చేశారని కొనియాడారు. పొట్టి శ్రీరాములు గారు 1901 లో మద్రాస్ ప్రెసిడెన్సీ లోని నెల్లూరు లో జన్మించారని, ఆయన తన విద్యాభ్యాసాన్ని ఇంజనీరింగ్ లో పూర్తిచేసి ప్రభుత్వ ఉద్యోగం లో చేరారన్నారు. మహాత్మా గాంధీజీ ఉద్యమాల ప్రభావంతో దేశ స్వాతంత్ర్య పోరాటంలో చురుకుగా పాల్గొన్నారని వివరించారు. భాషా ప్రాతిపదికన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కోసం అయన చేపట్టిన పోరాటం చరిత్రలో నిలిచిపోయిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటుకు పునాది రాయి వేసిన వ్యక్తి శ్రీరాములు గారని తెలిపారు. మద్రాస్ రాష్ట్రంలో తెలుగు ప్రజలకు స్వంత రాష్ట్రం కావాలనే ఆకాంక్షతో ఆయన నిరాహార దీక్ష ప్రారంభించారన్నారు. 58 రోజుల పాటు దీక్ష చేసి 1952 డిసెంబర్ 15 న తన ప్రాణాలను పొట్టి శ్రీరాములు గారు త్యాగం చేశారని, అనంతరం కేంద్ర ప్రభుత్వం తెలుగు ప్రజల ఆకాంక్షలను గుర్తించి 1953 లో ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని ఎస్.పి వివరించారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంలో అయన సిద్ధాంతాలను పాటిస్తూ, సమాజానికి సేవ చేయాలని సంకల్పించాలని, అయన ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి తెలుగు వారిపైన ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్, ఆర్.ఐ శ్రీశైల రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్టీయూ రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షులుగా- మల్లు



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులుగా ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన మల్లు రఘునాథరెడ్డిని ఎన్నుకున్నారు. ఎస్టీయూలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పలు దఫాలుగా పనిచేసిన రఘును కడపలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం స్థానిక సాయి నగర్ కాలనీలో నివాసం ఉంటున్న రఘునాథ రెడ్డి ఇంటి వద్ద సందడి నెలకొంది. పెద్ద సంఖ్యలో ఈ ప్రాంతానికి చెందిన ఉపాధ్యాయులు రఘును కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. పూలమాలలతో దుశాలువాలతో ఆయనను ఘనంగా సత్కరించారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర అవతరణకు మూలపురుషుడు

(మొదటి పేజీ తరువాయి)

పొట్టి శ్రీరాములు మహాత్మా గాంధీజీ బోధనలతో ఆకర్షితుడై ఉన్నత భావాలను అలవర్చుకుని ఆదర్శ జీవితాన్ని ఏర్పరచుకున్న సుశ్లోకుడు అని కొనియాడారు. డిప్యూటీ కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు పూర్వీకులు నెల్లూరు జిల్లాలోని పడమట పల్లెకు చెందినవారని, ఆయన బంధువుల కుటుంబాలు మద్రాసులో ఉన్నందున ఆయన తల్లితండ్రులు మహాలక్ష్మమ్మ, గురవయ్యలు కూడా మద్రాసులో స్థిరపడ్డారు. పొట్టి శ్రీరాములు మద్రాసులో 1901 మార్చి 16వ తేదీన జన్మించారు. 20 ఏళ్ల వరకు పొట్టి శ్రీరాములు విద్యాభ్యాసం మద్రాసులోనే జరిగిందన్నారు. బొంబాయిలో శానిటరీ ఇంజనీర్ చదువు పూర్తి చేసిన ఆయన.. సత్యం, అహింస, త్యాగం అనే మూడు మహత్ గుణాలు కలసిన త్రివేణి సంగమంగా శ్రీ పొట్టి శ్రీరాములు జీవితం సాగిందన్నారు. ఆంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం.. అహింసాయుత సత్యాగ్రహం ద్వారా ఆత్మ బలిదానం చేసి అమరజీవిగా మారిన ఆయన జీవితం నేటి యుగ తరానికి మార్గదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ శివయ్య డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సురేష్ కుమార్, కలెక్టరేట్ లోని అన్ని సెక్షన్ల సూపరింటెండెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలి

(మొదటి పేజీ తరువాయి)

డా.శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో పాటు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరి గా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలనుపరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జిలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు.అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండాచూడాలన్నారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ, మెప్మా పి.డి లు. జి.రాజ్యలక్ష్మి, కిరణ్ కుమార్,డిప్యూటీ కలెక్టర్ శిరీష, రంగస్వామి వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు ముందుండాలి

### కమిషనర్ మనోజ్ రెడ్డి



కడప క్రైమ్, మేజర్‌న్యూస్ : కడప నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కమిషనర్ మనోజ్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చిన వివిధ ఫిర్యాదులను కమిషనర్ ప్రత్యక్షంగా స్వీకరించి, వాటి పరిష్కారానికి సంబంధించిన శాఖాధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారమయ్యేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమస్యలు ఆలస్యం కాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాకేష్, ఎస్ఈ చెన్నకేశవ రెడ్డి, డెప్యూటీ కమిషనర్ రాంబాబు, సిటీ ప్లానర్ శైలజ, హెల్త్ ఆఫీసర్ రమేష్ మరియు అన్ని శాఖలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు..!



బద్వేల్, మేజర్‌న్యూస్ : బద్వేల్ పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం నందు సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా బద్వేల్ మున్సిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డి మున్సిపల్ సిబ్బందితో కలిసి అమరజీవి పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కమిషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ, తెలుగు ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు గారని, వారి త్యాగం వల్లే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం సాధ్యమైందని గుర్తు చేశారు. వారి ఆదర్శాలను ప్రతి ఒక్కరూ స్మరించుకొని సమాజ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొని అమరజీవి గారి సేవలను స్మరించుకున్నారు.


## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమం




**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతకొమ్మదిన్నె మండలంలోని ఊటుకూరు భవిత కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రమాదేవి మాట్లాడుతూ, దివ్యాంగుల అభ్యున్నతికి భవిత కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. విద్యతో పాటు దివ్యాంగులు శారీరకంగా, మానసికంగా సమగ్రంగా అభివృద్ధి చెందేందుకు ఈ కేంద్రం కీలక పాత్ర పోషిస్తున్నదని పేర్కొన్నారు. దివ్యాంగ పిల్లల అభివృద్ధి కోసం ఐఈఆర్టీలు వసుధ, షకీరా బేగం నిరంతరం కృషి చేస్తున్నారని, అలాగే ఫిజియోథెరపిస్ట్ కోహినూరు భాను అందిస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయమని ఆమె తెలిపారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పరుగు పందెంలో పాల్గొన్న దివ్యాంగులకు మెడల్స్, సర్టిఫికెట్లను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమం దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం, ఉత్సాహాన్ని పెంచిందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

## ఘనంగా అమరజీవి వర్ధంతి వేడుకలు

### పేదలకు దుప్పట్లు పంపిణీ




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం అవోపా ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం దాతల సహకారంతో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుకు ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణాలర్పించిన త్యాగశీలి, మహాపురుషుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, దాతలు, అవోపా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 18న గుండె సంబంధిత వైద్యులు రాక



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఈనెల 18వ తేదీ ప్రముఖ కార్డియాలజీస్ట్ వైద్యుడు డాక్టర్ ఎన్.శ్రావణ్ కుమార్ రెడ్డి వేంపల్లెకు రానున్నట్లు డాక్టర్ బాషా హాస్పిటల్ సిబ్బంది తెలిపారు. కడప నగరంలోని వేదాంత హాస్పిటల్‌కి చెందిన ప్రముఖ వైద్య నిపుణులు గుండె సంబంధిత వ్యాధులపై వైద్య సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. దీంతో పాటు ఇసిజీ, 2డి ఇకో సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు డాక్టర్ అందుబాటులో ఉంటారని, మరిన్ని సమాచారం కోసం స్థానిక బాషా హాస్పిటల్ సిబ్బందిని సంప్రదించాలని కోరారు. అలాగే డా.ఎస్ఎఫ్ బాషా మాట్లాడుతూ గుండె సంబంధిత వ్యాధులపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని, దీనిపై పలు జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## పల్స్ పోలియో పై అవగాహన కార్యక్రమం



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్:** పెండ్లిమర్రి మండల కార్యాలయము నందు పెండ్లిమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ జె.వి.ఆర్ ప్రసాద్, డాక్టర్ వివిఎస్ లిఖిత, డిప్యూటీ మండల అభివృద్ధి అధికారి సుధాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో డిసెంబర్ 21నాడు జరగబోవు పల్స్ పోలియో గురించి అవగాహన విషయముల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో హాజరైన ఆశా వర్కర్లు, ఏ.ఎన్.ఎం.లు, సి.హెచ్.ఓ, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, మిగులు సిబ్బందికి పల్స్ పోలియో కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ మూడు రోజుల పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఇంకా ఏ శ్రీదేవి డిప్యూటీ హెచ్.ఈ.ఓ,ఏ ఎల్లమ్మ హెచ్ ఎస్ (ఫిమే ల్,) ఎం.సీ. కేశవ్ కుమార్ హెచ్. ఎస్. (మేల్) పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు నిర్వహించాలి



**కాశినాయన, మేజర్‌న్యూస్:** ఆంధ్ర రాష్ట్ర అవతరణకు పాటుపడిన అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని వ్యవసాయ మార్కెటింగ్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన పొట్టి శ్రీరాములు గురించి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణలో కీలక పాత్ర పోషించి ఉప్పు సత్యాగ్రహంలో తన వంతు కీలకపాత్ర పోషించి మౌన పోరాటం, చేసి వీరందరూ త్యాగ ఫలితమే నేడు ఆంధ్ర రాష్ట్ర అవతరణకు దోహద పడిందని అన్నారు.

## 18వ సిఐటీయు మహాసభలు జయప్రదం చేయాలని జండా ఆవిష్కరణ

### జిల్లా ఉపాధ్యక్షులు భైరవ ప్రసాద్



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్లలోని విద్యుత్తు శాఖ కార్యాలయం ముందు సిఐటియు జెండా ఆవిష్కరణ మండల కమిటీ ఆధ్వర్యంలో చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భైరవప్రసాద్ మాట్లాడుతూ సిఐటియు ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారిగా ఆంధ్రప్రదేశ్ లోనీ విశాఖపట్నంలో 18వ అఖిల భారత మహాసభలు జరగడం మన రాష్ట్రానికే గర్వకారణం అని వారన్నారు. స్వాతంత్ర్యోద్యమ వారసత్వంలో పుట్టి కార్మిక వర్గ ఆశయానికి అంకితమైన సంస్థ సిఐటియు అని వారన్నారు ఆంధ్రప్రదేశ్లో పారిశ్రామిక ప్రధాన కేంద్రమైన విశాఖపట్నం లో ఈ మహాసభలకు వేదిక కానుంది అని వారన్నారు. ఈ మహాసభలకు దేశం నలుమూలల నుంచి కాకలు తీరిన కార్మిక నాయకులు రాబోతున్నారన్నారు. ఈనెల 31 నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు ఐదు రోజులపాటు జరిగే మహాసభలను జయప్రదం చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు వీల్ చైర్ వితరణ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తపల్లె పంచాయతీ డి సి ఎస్ ఆర్ కాలనీ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో సోమవారం డిసిఎస్ఆర్ పదో వార్డులో నివసించు భవ్య దివ్యాంగులకు వీల్ చైర్ అవసరమై వార్డు మెంబర్ సాబీర్ కి తెలపగా ఆయన వెంటనే స్పందించి భవ్యకు వీల్ చైర్ కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి చేతులమీదుగా వీల్ చైర్ అందజేశారు. అనంతరం కొత్తపల్లి సర్పంచ్ శివచంద్రారెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులైనందున ఇంటి పరిస్థితి బాగులెన్నందున అమ్మాయికి కలెక్టర్ తో మాట్లాడి ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డితో సంప్రదించి ప్రస్తుతం 6000 పెన్షన్ నుంచి 15 వేల రూపాయలు వరకు పెంచడానికి ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే రాయలసీమ ఇన్చార్జి ఎండి అయూబ్ ఖాన్, ఎస్పీ ముక్తియార్, గుంటూరు భాష, జాఫర్, అల్తాఫ్, రాముడు, షబ్బీర్, అబ్దుల్, అల్లా బకాష్, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ




**కాశినాయన,మేజర్‌న్యూస్:** నేటి సమాజంలో పేదరికం జయించాలంటే చదువు ఒక్కటే మార్గమని, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఖాసీం వల్లి పేర్కొన్నారు. సోమవారం కాశినాయన మండలం లోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల, బాలాయపల్లి నందు ప్రధానోపాధ్యాయులు పల్లా దస్తగిరి బాబు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఖాసీం వల్లి నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రతీ పేదింటి బిడ్డ చదువులో బాగా రాణించి, తమ తల్లి దండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాలని కోరారు. తను జీవితంలో అనేక ఒడిదుడుకులను చవి చూశానని, అందుకే పేద విద్యార్థుల విద్య పట్ల శ్రద్ధ వహించి ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నానన్నారు. ప్రధానోపాధ్యాయులు దస్తగిరి బాబు మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని ఇలాంటి కార్యక్రమంలో భాగస్వామీ కావడం పట్ల సంతోషం వెలిబుచ్చారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి, చక్కగా చదివి తమ జీవితానికి ఉన్నత బాటలు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ నిర్మల, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్దార్ పటేల్ సేవలు చిరస్మరణీయం

### చరిత్ర అధ్యాపకుడు డా.బాలగొండ గంగాధర్



**వేంపల్లె మేజర్‌న్యూస్:** ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయం అని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం అధ్యాపకుడు డా.బాలగొండ గంగాధర్ కొనియాడారు. సోమవారం ఆ కళాశాలలో సర్దార్ పటేల్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్దార్ పటేల్ స్వాతంత్ర్య సమరయోధుడుతో పాటు ఖేదా, బార్డోలి ఉద్యమాలకు నాయకత్వం వహించారన్నారు. ప్రజలను ఆకలి, అధిక పన్నుల బారి నుంచి కాపాడేందుకు చేసిన కృషితో సర్దార్ అని బిరుదు పొందారన్నారు. సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో కీలక పాత్ర పోషిం చారన్నారు. అలాగే దేశ పరిపాలనకు మూల స్తంభాలైన ఐఏస్, ఐపిఎస్ ల ఎన్నిక, పరిపాలన పటిష్టతకీ గొప్ప పునాదులు వేశారన్నారు. దీనిపై ఉక్కుమ నిషిగా కీర్తించబడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేంద్ర, అధ్యాపకులు డా.నాగలక్ష్మిదేవి, డా.మల్లేశ్వరమ్మ, మాధవరావు, షఫివుద్దీన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన భవన నిర్మాణం స్లాబ్ పూర్తి దాతలకు కృతజ్ఞతలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని జగనన్న కాలనీ వెళ్లే 100 అడుగుల రోడ్ మార్గం లో నిర్మిస్తున్న స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణం లో భాగంగా మొదటి స్లాబ్ పనులు సోమవారం పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ సేవాసమితి సేవల విస్తృతి కొరకు భవన నిర్మాణం ఆవశ్యకతను గుర్తించి ఇంతవరకూ సహృదయం తో స్పందించి సహాయ సహకారాలు అందించిన, అందిస్తున్న దాతలకు, ప్రజాప్రతినిధులకు,మీడియా బృందంకి హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. సోమవారం స్లాబ్ పనులు చేస్తున్న వారందరికి వాసవి హెూటల్ సుబ్రహ్మణ్యం అల్పాహారం, మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో స్థల దాత పెరుమాళ్ళ రాజశేఖర్ గుప్తా, పబ్బతి జూవెలర్స్ దక్షిణా మూర్తి,సేవాసమితి సభ్యులు రాజు, మహమ్మద్ రఫీ మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే టీబి నియంత్రణ - వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి



ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ : క్షయ వ్యాధి(టీబీ)పై అవగాహనతోనే రోగి ప్రాణాలను కాపాడటంతోపాటు విద్యార్థిని నియంత్రించగలమని ఎర్రగుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని టి సుంకేసుల గ్రామంలో భారతి సిమెంట్ సిఎస్ఆర్ సహకారంతో వేడి ఎండిఓ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నిర్మూలన పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ బ్యాక్టీరియా సాధారణంగా దగ్గు, తుమ్మల సమయంలో గాలిలోకి విడుదలయ్యే చిన్న బిందువుల ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తిస్తుందన్నారు. క్షయ వ్యాధి ఒకరి నుంచి మరొకరికి వ్యాపించే అంటూ వ్యాధి అని తెలిపారు. ప్రస్తుతం క్షయ వ్యాధి దొరికిందని ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్నారు. అనుమానం ఉన్నవారు ప్రభుత్వాసుపత్రిలో ఉచితంగా గళ్ళ పరీక్ష, ఎక్స్ రే తీయించుకోవాలని సూచించారు. క్షయ వ్యాధి ఉన్నవారికి ఆరు నెలలకు సరిపడే మందులను ఉచితంగా అందజేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు కే. సునీల్, ఏ. ఓబులేసు, మస్తాన్ వల్లి, సిహెచ్ఓ మస్తాన్, ఆశా కార్యకర్తలు పద్మావతి ,మల్లమ్మ, శేషమ్మ ,పెయిడ్ సంస్థ సిబ్బంది ఆది, రాజారెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ ప్రేమ్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి యువత ముందుండాలి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి యువత ముందుకు రావాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లిలోని సతీష్ రెడ్డి నివాసంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర రవికుమార్ పులివెందుల నియోజకవర్గ వైయస్సార్ బీసీ సంఘం అధ్యక్షుడు చెన్నూరు కార్తీక్ ఆధ్వర్యంలో ఆదిరెడ్డి ప్రేమ్ రెడ్డి లు సతీష్ రెడ్డిని కలిసి అయ్యప్ప స్వామి ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు యువతకు పదవులు ఇవ్వడం జరుగుతుందన్నారు యువత కూడా పార్టీ బలోపేతం చేయడానికి తమ వంతు కృషి చేయాలన్నారు కార్యక్రమంలో సతీష్ రెడ్డి కుమారుడు రోషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలి

### పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం

### వైద్య విద్యలో పిపిపి విధానాన్ని రద్దు చేయాలి

### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల వలరాజు



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వెంటనే నిలిపివేయాలని, వైద్య విద్యలో అమలు చేస్తున్న పిపిపి విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో యోగి వేమన విశ్వవిద్యాలయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల వలరాజు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో విద్యారంగ సమస్యలను పరిష్కరిస్తామని, పేద విద్యార్థుల కష్టాలను తొలగిస్తామని హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క హామీని కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు ఇచ్చిన హామీలు పూర్తిగా విస్మరించారని విమర్శించారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంపై మెడికల్ కళాశాలల సీట్ల విక్రయాలపై తీవ్ర విమర్శలు చేసిన నేతలు, నేడు అధికారంలోకి వచ్చిన తరువాత 100 శాతం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ దిశగా నడిపిస్తున్నారని ఆరోపించారు. దీంతో పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షగా మారిందన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే జీవో నంబర్ 107, 108లను రద్దు చేసి వైద్య విద్యను పూర్తిగా ప్రభుత్వ పరంగా నిర్వహిస్తామని చెప్పిన ప్రభుత్వం, ఇప్పుడు పిపిపి విధానాన్నే కొనసాగిస్తామని ప్రకటించడం ద్వారా విద్యార్థులు, వారి తల్లిదండ్రులను మోసం చేస్తోందని పేర్కొన్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థుల పక్షాన ఏఐఎస్ఎఫ్ కీలక పాత్ర పోషిస్తుందని హెచ్చరించారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను తక్షణమే ఆపాలని డిమాండ్ చేస్తూ, ఈనెల 18వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కళాశాలల ఎదుట నిర్వహించనున్న ఆందోళన కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎల్. చంద్ర, జిల్లా సహాయ కార్యదర్శి బత్తల చంద్రశేఖర్‌తో పాటు యోగి వేమన విశ్వవిద్యాలయం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్ల కట్టడికి పగడ్బందీ వ్యూహం

### పోలీసుల కౌన్సిలింగ్ తో మార్పు

### వన్ టౌన్ సిఐ చిన్న పెద్దయ్య

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఒకటి ఇక్కడ పనిచేయడం కత్తి మీద సామ లాంటిది. రాజకీయ సిఫార్సులు ఎక్కువ. ఏ కేసు నమోదు చేయాలన్న చేయాలన్న ఒత్తిళ్లు ఎక్కువగా ఉంటాయి. వ్యాపార వర్గాలు అధికంగా ఉండే ఈ ప్రాంతంలో.. కేసులు అదే స్థాయిలో ఉంటాయి. గంజాయి బ్యాచ్ సభ్యుల సంచారం ఎక్కువగా ఉంటుంది. రైల్వే స్టేషన్ తో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలు దీని పరిధిలోనే ఉన్నాయి. గత వైకాపా పాలనలో పట్టు తప్పిన ఈ పోలీస్ స్టేషన్.. కూటమి ప్రభుత్వం రాకతో గాడిలో పడింది. వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చిన్న పెద్దయ్య సిఫార్సులను పక్కన పెడుతున్నారు. నిష్పక్షపాతంగా పని చేస్తూ... జిల్లా ఎస్పీ నచకేతి విశ్వనాథ్ ఆదేశాలను పాటిస్తున్నారు. రౌడీ షీటర్ల కదిలికలపై ప్రత్యేక దృష్టి సాదిస్తున్నారు. ఎక్కడెక్కడ తిరుగుతున్నారు.. ఏమైనా నేరాలు చేస్తున్నారా.. వంటి అంశాలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నారు. సిబ్బంది కొరత కొంత ఉన్న.. అందుబాటులో ఉన్న వారితోనే గట్టి నిఘా పెడుతున్నారు. సీఐ చిన్న పెద్దయ్య చర్యలతో నేరాల కొంతవరకు తగ్గుముఖం పడుతున్నాయి. ప్రతివారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో రౌడీ షీటర్లకు సీఐ చేస్తున్న కౌన్సెలింగ్ వల్ల సత్ఫలితాలు వస్తున్నాయి.

## స్టేషన్ పరిధిలో వివరాలు



**మొత్తం రౌడీసీటర్లు : 20,**
**సస్పెక్ట్ సిట్లు : 35,**
**హెచ్ ఎల్ : 3**

కదలికలపై నిఘా పెట్టాం : రౌడీ షీటర్ల పై పటిష్ట నిఘా పెట్టాం. వారి ప్రతి కదిలికలను క్షుణ్ణంగా గమనిస్తున్నాం. ఏమాత్రం తోక జాడించిన కఠినంగా వ్యవహరిస్తున్నాం. ప్రతి వారం కౌన్సిలింగ్ లో భాగంగా రౌడీ షీట్లు తెరవడం వల్ల జరిగే నష్టాలను వివరిస్తున్నాం. సత్ప్రవర్తన కలిగి ఉంటూ సమాజంలో గౌరవంగా జీవించాలని సూచిస్తున్నాం. కౌన్సిలింగ్ తో వారిలో చాలా వరకు మార్పు వస్తుంది. - **వి. చిన్న పెద్దయ్య, సీఐ, వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, కడప.**



# ఇండియన్ బిస్మార్క్ సర్దార్ వల్లభాయ్ పటేల్ కు ఘన నివాళి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీరాములపేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో సోమవారం ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటానికి డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ గుజరాత్ లో సాధారణ కుటుంబంలో జన్మించి న్యాయ విద్యను అభ్యసించిన వల్లభ భాయ్ పటేల్ బోర్సద్, బార్డోలి ప్రాంతాలలో ఆంగ్లేయులు విధించిన అధిక పన్నులకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేపట్టి విజయం సాధించారని కొనియాడారు. అందుకోసం గాంధీజీ వారిని సర్దార్ అని సంబోధించారని గుర్తు చేశారు. చంపారన్, బార్డోలి, క్విట్ ఇండియా వంటి స్వాతంత్ర ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్న సర్దార్ స్వాతంత్రానంతరం తొలి ఉప ప్రధానమంత్రిగా, హెూంశాఖ మాత్యులుగా పనిచేశారని, ముఖ్యంగా ఆంగ్లేయులు కుటిల నీతితో స్వతంత్ర ప్రతిపత్తి కలిగించిన 565 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి మనదేశం ముక్కలు కాకుండా కాపాడారని వివరించారు. వారి సేవలను గుర్తించిన మన ప్రధానమంత్రి మోది 182మీటర్ల ప్రపంచంలోనే ఎత్తైన వారి ప్రతిమను స్టాచ్యు ఆఫ్ లిబర్టీని పేరుతో 2018 అక్టోబర్ 31న ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కరిముల్లా, భాగవతార్ యడవల్లి రమణయ్య, గండికోట షేక్షావల్లి, శ్రీనివాసులు నాయుడు, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత దంతవైద్య శిబిరం



**వేంపల్లె మేజర్‌న్యూస్:** ఆర్జియూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ఆసుపత్రిలో ఉచిత దంతవైద్య శిబిరాన్ని నిర్వహించారు. సోమవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ దంత వైద్య కళాశాల(కడప) వైద్యులు, పీజీ విధ్యార్థుల ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరం నేడు మంగళవారం కూడా అందుబాటులోకి ఉంటుందని, ట్రిపుల్ ఐటీ చుట్టు ఉన్న గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దాదాపు వెయ్యి మంది విద్యార్థులకు ఉచిత దంతవైద్య పరిక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ ఏఓ డా.రవికుమార్, క్యాంపస్ కోఆర్డినేటర్ పవన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి, వైద్యులు జ్యోత్స్న, సుశాంతి, శేషారెడ్డి, దశరథ్, ఆర్కేవ్యాలీ ఆసుపత్రి వైద్యుడు డా.ప్రభాకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
16 డిసెంబర్ 2025

## పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా అన్నదానం

### బాలాజీ గ్రూప్స్ ఎండి కే వి సుబ్బారావు



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా అన్న ప్రసాద వితరణ చేసామనిబాలాజీ గ్రూప్స్ ఎండి కే వి సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వాసవిక్లబ్ బద్వేల్ మరియు వనితాక్లబ్ బద్వేల్ వారి అధ్వర్యం లో శ్రీ అమరజీవి పొట్టిశ్రీరాములు గారు 56 రోజులు నిరంతర అమరనీరహార దీక్ష చేపట్టి తన ప్రాణాలు అర్పించి ఈ రోజు కి 73 వ వర్ధంతి సందర్భంగా వాసవిక్లబ్ మరియు వనితాక్లబ్ వారి అధ్వర్యం లో కీ ,శే కొప్పరపు గురువయ్య విరి ధర్మపత్ని కి శే వెంకటసుబ్బమ్మగార్ల జ్ఞాపకార్తం కుప్పం వెంకట సుబ్బారావు గారి సహాయ సహకారాలతో బస్టాప్ వద్దఉన్నాశ్రీపొట్టిశ్రీరాములు గారి విగ్రహం కు పూలమాలవేసి నివాలు అర్పించి తదుపరి అన్నప్రసాద వితరణ ను ప్రజలకు అందజేశామన్నారు. ఈ కార్యక్రమానికి ఐ ఈ సి అధికారి కొండపల్లి వెంకట సుభాష్ సరస్వతి పథకం ఇంచార్జి చాటకొండ వెంకట సుబ్బయ్య జోన్ చైర్మన్ మేడహాల్ భార్గవ్ మార్కెట్ యాడ్ డైరెక్టర్ కొల్లిశెట్టి నాగరాజు వాసవిక్లబ్ మరియు వనితాక్లబ్ సభ్యులు పెసల సుధాకర్ గారు తులసి సుబ్బయ్య చిందుకూరి శివ తిరువీడి మురళీకృష్ణ మెంటనారాయణమ్మ ప్రసాద్ గారు పాల్గొన్నారు.అన్న ప్రసాద వితరణకు సహకారం అందించిన కుప్పం వెంకట సుబ్బారావు గారికి అనుములశెట్టి సిద్దయ్య మరియు చింతకుంట ధనలక్ష్మి సాల్వా తో సత్కరించారు.

## అమరజీవి విగ్రహానికి నివాళులర్పించిన కొండపల్లి..!



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని సిద్ధాపురం రోడ్లో అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి 73 వ వర్ధంతి సందర్భంగా అమ్మవారి శాల అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు కార్యదర్శి ఓరిని శ్రీనివాసులుఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నాడు అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలమే నేడు ఆంధ్ర రాష్ట్ర ప్రదేశమని ఆయన కొనియాడారు ఆర్యవైశ్యులు ప్రతి ఒక్కరు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు అమరజీవి పొట్టి శ్రీరాములు అమరహే అంటూ నినాదాలు చేసిన అనంతరం స్వీట్లు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వార్తగా సంఘం ఉపాధ్యక్షులు జూటూరు నాగరాజా యాదాల కృష్ణమూర్తి మాలపాటి వెంకటేశ్వరరావు చిన్ని నరసింహ దిండు కుర్తి సుబ్బరాయుడు సగళ్ల రాధాకృష్ణమూర్తి బెస్త మల్ల సునీల్ శ్రీరాములు రాచపూడి ప్రవీణ్ తులసి వెంకటసుబ్బయ్య జూటూరు లక్ష్మీనారాయణ ఆర్టీసీ రమణ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఐసిడిఎస్ సైకాలజిస్ట్ సునీత అన్నారు. సోమవారం స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో బాల్య వివాహ ముక్త భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హజరై ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు అరికట్టేందుకు, చట్టాలపై అవగాహన కలిగిండాలన్నారు. అలాగే సమాజంలో ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలు, దురాచారాలను రూపుమాపేందుకు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా ఐసిడిఎస్ సూపర్వైజర్ డా.స్వర్ణలత మాట్లాడుతూ 1098 చైల్డ్ హెల్ప్ లైన్ ప్రాముఖ్యతపై, వీటి వినియోగం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.


## మహిళలపై దాడులను నివారించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం..!

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** మహిళలపై జరుగుతున్న దాడులను, అత్యాచారాలను, అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య బద్వేలు నియోజకవర్గ ఇన్చార్జి నాగ దాసరి ఇమ్మానుయేలు పేర్కొన్నారు. సోమవారం మహిళా సమైక్య బద్వేలు ఏరియా ముఖ్య నాయకుల సమావేశం జరిగింది, ఈ సందర్భంగా ఆ సంఘం ఇన్చార్జి ఇమ్మానుయేలు మాట్లాడుతూ,దేశంలోనూ ఇటు రాష్ట్రంలో ఎక్కడ చూసినా మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయి. వీటిని అడ్డుకట్ట వేయాలని, ఫోక్స్ చట్టం, నిర్భయ చట్టం, దిశా చట్టం, రకరకాల చట్టాలు తెచ్చినప్పటికీ, నిలువరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణ పేరుతో పోటీపడుతూ, ధరలు పెంచి పోషిస్తుంటే, ఆ భారం అంతా మహిళలపై పడుతున్నది ప్రభుత్వం మద్యాన్ని పెంచి పోషిస్తుంటే, విద్యార్థులు మొదలుకొని వృద్ధుల వరకు బానిస అవుతున్నారు. చిన్నపిల్లలు అని తేడా లేకుండా మద్యం మత్తులో లైంగిక దాడులు చేసి చంపడం చేస్తున్నారు. చట్టాలు నాయకుల చుట్టాలవుతున్నాయి. వీటన్నిటినీ ఎదుర్కోవడంలో, మహిళలు ఆత్మ సైర్యంతో ముందుకు పోవాలని, మహిళల హక్కుల కోసం వారి భద్రత కోసం ఉద్యమ కార్యాచరణ రూపొందించుకుని పోరాటాలు నిర్వహించాలన్నారు.
ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య ఏరియా నాయకులు విజయమ్మ, పట్టణ నాయకులు, సలోమి, నాయకులు విజయ కుమారి ఓబులమ్మ కృప సుప్రజా లక్ష్మమ్మ పాల్గొన్నారు.




## కోటి సంతకాల ప్రజా ఉద్యమం సక్సెస్ - మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి

మైదుకూరు మేజర్‌న్యూస్: మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి కోటి సంతకాల సేకరణకు పిలుపు ఇచ్చారు. ఇవాళ రాష్ట్ర వ్యాప్తంగా సంతకాల ప్రతులు తరలింపు కార్యక్రమం జరిగింది. ప్రతి నియోజక వర్గం నుంచి జిల్లా కేంద్రానికి సమన్వయకర్తల ఆధ్వర్యంలో సంతకాల ప్రతులు తరలించారు. జిల్లా కేంద్రంలో అన్ని నియోజకవర్గాల నుంచి వచ్చిన కార్యకర్తలు, నాయకులు, ముఖ్య నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. మైదుకూరు నియోజకవర్గం నుండి అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమం విజయవంతం అయ్యిందని, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణతో పేద విద్యార్థులకు వైద్య విద్య, అలాగే ప్రజలకు వైద్యం దూరమవుతుందని ఆరోపించారు.వైసీపీ హయాంలో 17 మెడికల్ కాలేజీలను తీసుకొచ్చామని, వాటిలో ఐదింటిని పూర్తి చేసినట్టు గుర్తు చేశారు.



ఆ ఐదింటిలో తమ హయాంలోనే అడ్మిషన్లు కూడా పూర్తి చేశామన్నారు.
రాష్ట్రంలోని నలుమూలల నుంచి తాడేపల్లికి కోటి సంతకాల ప్రతులు చేరుకుంటాయి. ఈ విషయమై జగన్ నేతృత్వంలో 18న గవర్నర్ అబ్దుల్ నజీర్ ను వైసీపీ నాయకులంఅంతా కలిసి కోటి సంతకాల ప్రతుల్ని గవర్నర్కు సమర్పిస్తామని తెలియజేశారు.

## కొర్రపాటి పల్లె లో గ్రామస్థాయి కమిటీ ఎన్నిక

### కష్టపడి పనిచేసిన వారికి ప్రత్యేక గుర్తింపు

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల** మండలం కొర్రపాటి పల్లి పంచాయతీలో సోమవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక రచ్చబండ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి,జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు రాజీవ్ భాషా, మండల ఉపాధ్యక్షులు చెన్ను రాజశేఖర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం గ్రామ కమిటీల ద్వారా పార్టీ కొరకు నిబద్ధత, నిజాయితీతో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడం జరుగుతుందని, వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి అన్ని విధాల గుర్తింపు ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను పూర్తిగా నెరవేర్చలేదని తెలిపారు.సంపద సృష్టిస్తామని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు అప్పులు సృష్టిస్తున్నారని, ఈ 18 నెలల కాలంలో రెండు లక్షల 66 వేల కోట్లు అప్పులు చేశారని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో రైతుల పరిస్థితి అధ్వానంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పి కృష్ణారెడ్డి, నాగేష్ ,మాజీ సర్పంచ్ డాక్టర్ మాబు, రామచంద్రుడు, రామయ్య,అంతోని,వైసీపీ కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.



## వేములలో వైకాపా సంస్థాగత నిర్మాణ కమిటీల ఏర్పాటు

**వేముల మేజర్‌న్యూస్:** వేముల మండలంలోని స్థానిక వేముల గ్రామపంచాయతీకి సంబంధించి సోమవారం మధ్యాహ్నం వైకాపా సంస్థాగత నిర్మాణ కమిటీల ఏర్పాటును వైకాపా మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,మాజీ పిసిబి సభ్యులు మరక శివకృష్ణ రెడ్డిల ఆద్వర్యం లో కమిటీల నిర్మాణం చేపట్టారు. వేముల లోని స్థానిక పార్టీ నాయకులు వాసుదేవారెడ్డి ఇంటి ప్రాంగణంలో గ్రామస్థులతో కలసి రచ్చబండ నిర్వహించి వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులుతో కమిటీలు ఏర్పాటు చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచే వైసిపి పార్టీని మరింత పటిష్టం గా సంస్థాగతంగా బలోపేతం చేయాలని పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి,ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామకమిటీల నియామక కార్యక్రమం జరుగుతోందన్నారు. పార్టీలో కోవర్టులకు తావు లేదు అని అలాంటి వారిని గుర్తించాలని అన్నారు.పార్టీ కి విధేయులు పార్టీ కోసం కష్ట పడ్డ వారికి కమిటీ లో సముచిత స్థానం కల్పించాలని అన్నారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసిన, పనిచేస్తున్న కార్యకర్తలకు సరైన గుర్తింపు ఇవ్వాలనే లక్ష్యంతో జగనన్న ఉన్నారని భవిష్యత్ లో కమిటీ సభ్యులకు అన్ని విధాలుగా ప్రాధాన్యత ఉంటుందని ప్రజలకు మేలు చేయడమే ధ్యేయంగా పార్టీ పనిచేస్తుందన్నారు.



రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి వైసిపి పార్టీని గెలిపించాలని కోరారు. ఎన్నికలలో గెలిచి వైసీపీ సత్తా చాటాలన్నారు వైస్ ఎంపీపీ మల్ రెడ్డి ,ఎంపీటీసీ రామచంద్ర రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు మండి మా పీర,సర్పంచ్ నాగప్ప,నాయకులు రామ సుబ్బారెడ్డి, బస్ సుబ్బారెడ్డి,పోరెడ్డి సుబ్బారెడ్డి, చిన్న సుబ్బారెడ్డి,రాఘవ రెడ్డి,రమేష్ రెడ్డి,నాగభూషణం, చల్లా శ్రీనివాసులు, వెంకట స్వామి,నడిపెన్న,మురళి మోహన్, రాజశేఖర్, రమేష్, రాఘవ, రాకేష్, చిన్న, రాంబాబు, మున్నీరూ,గౌస్ పీరా,హరి,సోహైల్,ఇమామ్ బాషా,బదుల్లా,శివారెడ్డి,సదాశివ రెడ్డి,మహిళా విభాగం ప్రధానకార్యదర్శి పేర్లరమాదేవి, నాగమణి, మదురీ,రమాదేవి,లక్ష్మీదేవి,రాములమ్మ, హరి నాథ రెడీ,పుల్లారెడ్డి,గంగిరెడ్డి, బీసీ ప్రధాన కార్యదర్శి సుదర్శన్,ఐటీ విభాగం సుభాష్ రెడ్డి,సోషల్ మీడియా సోహైల్,మదన మోహన్ రెడ్డి,నాయకులు కార్యకర్తలు అభిమానులు కొత్తగా ఎన్నుకున్న కమిటీ సభ్యులు ఉన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘననివాళి



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో "అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి" కార్యక్రమం ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు 'పొట్టి శ్రీరాములు' చిత్రపటానికి పుష్ప నివాళులు అర్పించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ మాట్లాడుతూ తెలుగు మాట్లాడే ప్రజలకి ప్రత్యేక రాష్ట్రం కావాలని నిరాహార దీక్ష చేశారని, ఆయన చేసిన త్యాగం చాలా గొప్పదని పేర్కొన్నారు. తన ప్రాణాలను కూడా లెక్కచేయని ఆయన త్యాగం వల్లే తెలుగువారి స్వరాష్ట్ర కల సాకారమై ఆయన అమరజీవిగా కీర్తిని దక్కించుకున్నారని తెలిపారు. తెలుగు ప్రజల హృదయాల్లో పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడని తెలిపారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు జీవిత చరిత్ర గురించి కళాశాల విద్యార్థినులు మాట్లాడారు. ఈ కార్యక్రమం సందర్భంగా కళాశాల నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన పలువురు విద్యార్థినులకు అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ చేతులు మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, స్టూడెంట్ యాక్టివిటీ అధికారి డాక్టర్ కీర్తి రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ జయమ్మ, డాక్టర్ రాజేష్, డాక్టర్ సాయి శ్రీనివాస్, ఎన్.వి. సుబ్బారెడ్డి, కె. సుబ్బారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నూతన విగ్రహానికి భూమిపూజ



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్లలోని అంబేద్కర్ సర్కిల్ లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాత విగ్రహం స్థానంలో నూతనంగా 13 అడుగుల విగ్రహం ఏర్పాటు కొరకు అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ ఆధ్వర్యంలో బద్వేల్ ఆర్డీఓ చంద్రమోహన్ భూమి పూజ చేశారు. 2026 ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా నూతన విగ్రహాన్ని ప్రారంభిస్తామని అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ సభ్యులు కన్వీనర్ ముత్యాల ప్రసాద్ రావు మరియు వారి బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగసముద్రం గ్రామపంచాయతీ సెక్రటరీ శివప్రసాద్ రెడ్డి,కమిటీ సభ్యులు బండి ఓబులేష్, ఎంపిటిసి మహబూబ్ పీరా, మాజీ సర్పంచ్ ఆది బోయిన మాలకొండయ్య,నాగ దాసరి రాజశేఖర్ ,ముత్యాల చెనరాయుడు, కోడూరు లక్ష్మీనారాయణ. హీరో హోండా షోరూం సురేష్. ఇరిగేషన్ ఏయ్ రవిచంద్ర. కమిటీ ఉపాధ్యక్షులు అక్కినేని మల్లికార్జున. తిరువీధి జయరాములు మరియు దళిత సంఘం నాయకులు ఉపాధ్యాయ, కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమానికి రావాలంటూ ఆహ్వానం..!

### ఏరియా కన్వీనర్ దిద్దుకూరు సత్యనారాయణ రెడ్డి..



**గోపవరం మేజర్‌న్యూస్ :** బద్వేలు మున్సిపాలిటీ నాయకులు ఏరియా కన్వీనర్ దుద్దుకూరు సత్యనారాయణ గారి కుమార్తె వివాహ ఆహ్వాన పత్రికను జిల్లా వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు పి.రవీంద్రనాథ రెడ్డి కి జిల్లా మేయర్ పాకా సురేష్ మరియు డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి గారికి ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. ఈయన వెంట పట్టణాధ్యక్షులు సుందర రామిరెడ్డి , వైస్ చైర్మన్ గోపాలస్వామి , నాయకులు జయరామ్, ఓబులయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీమా రంగంలో విదేశీ పెట్టుబడులను 100 శాతానికి పెంచడం సరికాదు - ఎల్ఐసి ఉద్యోగుల సంఘం



కడప సిటీ మేజర్‌న్యూస్ :ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితిని 100 శాతానికి పెంచాలని కేంద్ర కేబినెట్ డిసెంబర్ 12న ఆమోదించడం అర్థరహితమని లిఎల్ఐసి ఉద్యోగుల సంఘం కడప డివిజన్ అధ్యక్షులు అవధానం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎ.రఘునాథరెడ్డి పత్రికా ప్రకటనలో తప్పుపట్టారు. 1999లో ఐఆర్డిఏ చట్టం అమల్లోకి వచ్చాక ఇన్సూరెన్స్ రంగంలో ప్రైవేట్ కంపెనీలు విదేశీ భాగస్వామ్యంతో నడుస్తున్నాయని, వీటికి ఎప్పుడూ మూలధనం సమస్య కాలేదని అన్నారు. విదేశీ పెట్టుబడులకు 74% వరకు అవకాశం ఉన్నా, అది ఇప్పటికీ 32 శాతం మించలేదని అన్నారు. భారతీయ భాగస్వామ్యం అవసరం లేకుండా చేసేందుకే, పూర్తి విదేశీ కంపెనీలను అనుమతించేందుకే 100 శాతం ఎఫ్‌డిఐ అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. విదేశీ కంపెనీలు ప్రైవేట్ కంపెనీలను బలవంతంగా కొనుగోలు చేస్తాయని అన్నారు. విదేశీల దృష్టి లాభాల మీదే ఉంటుందని, పాలసీదారుల భద్రత, బీమా రంగం అభివృద్ధి పట్ల బాధ్యత ఉండదని అన్నారు. పేద వర్గాలకు బీమా అందదని, విదేశీ డబ్బు దేశీయ పొదుపుకు ప్రత్యామ్నాయం కాదని అన్నారు. పొదుపు మొత్తాలు విదేశాలకు తరలడం ఆర్థిక, సామాజిక దృష్టితో సరికాదని అన్నారు. భారతదేశంలో సంక్షేమ రాజ్యం లక్ష్యమని, ప్రజల పొదుపుపై ప్రభుత్వ నియంత్రణ మాత్రమే ఉండాలని అన్నారు. కేంద్రం తలపెట్టిన ఇన్సూరెన్స్ చట్ట సవరణలలో ఇన్సూరెన్స్ కంపెనీలను నాన్-ఇన్సూరెన్స్ కంపెనీలతో కలపడం, ఐ ఆర్ డి ఏ కు అపరిమిత అధికారాలు ఇవ్వడం, ఏజెంట్ల రిజిస్ట్రేషన్ సులభం చేయడం, విదేశీ రీ-ఇన్సూరెన్స్ కంపెనీలకు మూలధనం 5,000 కోట్ల నుంచి 1,000 కోట్లకు తగ్గించడం ఉన్నాయని అన్నారు. ఈ మార్పులు జాతీయాకరణ (1956) ముందున్న స్థితికి బీమా రంగం దిగజారుతుందని అన్నారు. 100 శాతం ఎఫ్‌డిఐ పెంపు నిర్ణయాన్ని, ఇతర చట్ట సవరణలను ప్రభుత్వం మానుకోవాలని అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం (ఎఐఐఇఎ) డిమాండ్ చేస్తోందని అన్నారు. కేంద్రం కార్పొరేట్ అనుకూల ధోరణి పక్కన పెట్టి, సామాన్యులకు ప్రయోజనకరమైన విధానాలు ఆలోచించాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పి.వి. కృష్ణారెడ్డి ఏకగ్రీవం

### ఘనంగా సన్మానించిన తోటి ఉపాధ్యాయులు

గోపవరం మేజర్‌న్యూస్ : రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆంధ్రప్రదేశ్ 79వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో బద్వేలు ప్రాంతానికి చెందిన శ్రీ పి.వి. కృష్ణారెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నందుకె తనపై విశ్వాసం ఉంచి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఎన్నిక సందర్భంగా ఆయన సొంత మండలమైన గోపవరంలో ఉపాధ్యాయులందరూ శ్రీ పి.వి. కృష్ణారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ ఉపాధ్యాయుల స్థితిగతుల్లో మాత్రం ఎలాంటి మార్పు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని యాప్‌లను తొలగించి ఒకే యాప్‌ను ప్రవేశపెడతామని ప్రకటించిన నూతన ప్రభుత్వం, వాస్తవానికి అంతకంటే ఎక్కువ యాప్‌లను ఒకే యాప్‌లో ఇన్సర్ట్ చేసి ఉపాధ్యాయులను మరింత బోధనేతర పనులకు గురిచేస్తోందని విమర్శించారు. ఇది విద్యావ్యవస్థకు ఏమాత్రం దోహదపడదని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికే ఒకటిన్నర సంవత్సరం దాటినా ఉపాధ్యాయులకు ఎటువంటి ఆర్థిక ప్రయోజనాలు కల్పించకపోవడంతో పాటు, బోధనేతర పనుల భారం వల్ల ఉపాధ్యాయులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. ఉపాధ్యాయులను వేధించిన ఏ ప్రభుత్వమైనా మనుగడ సాగించలేదని పేర్కొంటూ, ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి విద్యాభివృద్ధికి నిజమైన కృషి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.



## ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టండి

### జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 148 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్. సుధాకర్ , డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ ఈశ్వర్ రెడ్డి, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ మధుమల్లేశ్వర రెడ్డి పాల్గొన్నారు.



## పంట నష్టపోయిన ఉల్లి రైతుకు హెక్టరుకు 50 వేల హామీ అమలు చేయాలి

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కడప జిల్లాలో ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో పండిన ఉల్లి పంటకు గిట్టుబాటు ధర లేక పొలాల్లోనే పంటను వదిలేసిన రైతును రాష్ట్ర ప్రభుత్వం హెక్టార్కు 50, వేల రూపాయలు సహాయం అందజేసి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ప్రకటించి రెండు నెలలు అవుతున్న ఇప్పటివరకు రైతుకు సహాయం అందచేయకపోవడం చాలా అన్యాయమని రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏవి.రమణ మస్తానయ్యలు సోమవారం కడపలో పేర్కొన్నారు. పది రోజులుగా రైతు సేవా సమితి ఆధ్వర్యంలో కడప జిల్లాలో ఉల్లి పంట పండించిన గ్రామాలకు వెళ్లి నష్టపోయిన ఉల్లి రైతులతో చర్చించి వారి బాధలను తెలుసుకుని సోమవారం రైతు సేవా సమితి జిల్లానాయకత్వం కడపకలెక్టర్ కార్యాలయంలోని సభా భవనంలో ఉన్న జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ను కలసి ఉల్లి రైతుల బాధలను వ్యక్తం చేసి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న 50 వేల రూపాయల హామీనీ అమలు చేసి ఉల్లి రైతులను ఆదుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సేవాసమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో పాటు సమితి నాయకులు మాడిశెట్టి సహదేవుడు, చొక్కం సంజీవ రాయుడు, ములే రామాంజనేయరెడ్డి, బలిజపల్లి శ్రీనివాసులు, అందే పెద్దకొండయ్యగారి జయరాముడు తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
మంగళవారం 16 డిసెంబర్ 2025

# ఆంధ్రరాష్ట్ర పిత పొట్టి శ్రీరాములు

## గొప్ప పరిపాలనాదక్షుడు సర్దార్ పటేల్



**వేంపల్లె మేజర్‌న్యూస్:** తెలుగు భాషా మాట్లాడేవారికీ ప్రత్యేక రాష్ట్రం కావాలని ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు, ఆంధ్రరాష్ట్ర పిత అని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి కొనియాడారు. సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు, స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. వీరి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే వీరి సేవలను గుర్తించి, వీరి చూపిన మార్గంలో యువత నడవాలని తులసిరెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తులసిరెడ్డి సతిమణి అలివేలమ్మ, నాయకులు రామకృష్ణ, అమర్నాథరెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, బద్రీ, నాగరాజు, వేమారాజా, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** తెలుగువారి కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని నినదించి, ఆమరణ నిరాహార దీక్ష కార్యక్రమానికి పూనుకొని అశువులు బాపి, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు గొప్ప త్యాగమూర్తి అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పోరుమామిళ్ల మండల శాఖ అధ్యక్షులు అంబవరం జయరామి రెడ్డి, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ హుస్సేన్ ల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా ఆర్థిక కార్యదర్శి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కౌన్సిలర్ పుల్లయ్య, రమణారెడ్డి, రీజినల్ కన్వీనర్ కృష్ణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటరెడ్డి, గురవయ్య, గురు ప్రసాద్,చంద్రశేఖర్ సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి, బి.మఠం మండల అధ్యక్షులు సిద్ధారెడ్డి,కాశీనాయన మండల అధ్యక్షులు నారాయణ, మండల గౌరవ అధ్యక్షులు జనార్దన్ శెట్టి, మండల కార్యవర్గ సభ్యులు మస్తాన్ వలి, రామగాంధీ, మస్తాన్,లాయం రవి తదితరులు పాల్గొన్నారు.

# వాహనాదారులు తప్పనిసరిగా హెల్మెట్లు వాడాలి



**పులివెందుల మేజర్‌న్యూస్:** వాహనాదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించి వాహనాలు నడపాలని అర్బన్ సిఐ సీతారామరెడ్డి అన్నారు. సోమవారం పులివెందుల పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆయన వాహనా తనిఖీ కార్యక్రమం చేపట్టారు. . సందర్భంగా ఆయన వాహనాలను తనిఖీ చేస్తూ వాహనాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు వాహనదారులకు రోడ్డు ప్రమాదాల గురించి తగు జాగ్రత్తలు సూచనలు పాటించాలన్నారు వాహనాల్లో తప్పనిసరిగా వాహనాలకు సంబంధించి రికార్డులను దగ్గరే ఉంచుకోవాలన్నారు. వాహనానికి సంబంధించి ఇన్సూరెన్స్ హెల్మెట్ లేనివారికి చలానా వేయించడం జరిగింది అన్నారు. దుర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు రికార్డులు తీసుకెళ్లాలన్నారు. రాత్రి సమయాలలో ద్విచక్ర వాహనాలకు సంబంధించి ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అతివేగంగా వెళ్లడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు. రహదారులు అధికారులు చెప్పే సూచనలు సలహాలు తప్పనిసరిగా పాటించాలన్నారు కార్యక్రమంలో ఎస్సై తిమోతి ఏఎస్ఐ వర్మ కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు

# ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదలకై చలో విజయవాడ..

## ఆర్ ఎస్ యు జాతీయ అధ్యక్షుడు రవిశంకర్ రెడ్డి పిలుపు



**కడప మేజర్‌న్యూస్ :** రేవల్యూ షనరి విద్యార్థి సంఘం (ఆర్ ఎస్ యు) ఆధ్వర్యంలో కడప నగరం భగత్ సింగ్ నగర్ లో మూడు రోజులపాటు జరిగిన రాష్ట్ర వర్క్ షాపు కార్యక్రమంలో మూడవరోజు రాష్ట్ర కార్యవర్గ సమావేశంకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆ సంఘం జాతీయ అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి హాజరు కావడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విద్యార్థుల ఫీజుల బకాయిలు 7,400 కోట్లు విడుదల చేయకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నాత్మకంగా తయారవుతుందని, అలాగే ఫీజుబకాయలు విడుదల కపోవడంతో కళాశాల యాజమాన్యం విద్యార్థులను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తా ఉందని రాష్ట్రవ్యాప్తంగా కొన్ని వేల మంది విద్యార్థులు కళాశాల యాజమాన్యంతో వేదుపులకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలను దృష్టిలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు చదువుకు దూరం కా కుండా తక్షణమే ఫీజు బకాయిలు విడుదల చేయాలని. ఇప్పటికే ఆర్ ఎస్ యు విద్యార్థి సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈనెల 19వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్ ఎస్ యు నాయకులతో కలిసి విజయవాడ కేంద్రంగా భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘురామిరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శులు శాంతి, నరేందర్ రెడ్డి, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# టిడిపి శిక్షణ తరగతులకు హాజరైన కుప్పయ్య యాదవ్



**అట్లూరు,మేజర్‌న్యూస్:** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న టిడిపి క్యాడర్ మండల అధ్యక్షులు, జనరల్ సెక్రటరీల శిక్షణ తరగతులకు బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రితీష్ రెడ్డి ఆదేశాల మేరకు బద్వేల్ ఎఎంసి డైరెక్టర్, అట్లూరు మండల టిడిపి జనరల్ సెక్రటరీ పోలుబోయిన కుప్పయ్య యాదవ్ సోమవారం అట్లూరు మండల టిడిపి అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డితో కలిసి హాజరయ్యారు ఈ సందర్భంగా టిడిపి శిక్షణ తరగతులు రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి పార్టీ భావజాలం సిద్ధాంతాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వం చేస్తున్న మంచిని సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని ప్రతి పోలింగ్ బూత్ లో కూడా పార్టీ బలోపేతం అయ్యే దిశగా పనిచేయాలని కేవలం డబ్బులతోనే ఎన్నికలు గెలవలేమని ఎప్పటికప్పుడు మన బలా బలాలు చూసుకోవాలని ప్రత్యర్థుల ఎత్తుగడలను ముందే పసిగట్టి తిప్పి కొట్టే విధంగా పనిచేయాలని సూచించారని ఆయన పేర్కొన్నారు.

# త్వరితగతిన పనులు చేపట్టండి

## మేయర్ పాక సురేష్



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని రాజంపేట బైపాస్ రోడ్డు వైఎస్ఆర్ సర్కిల్ నందు గల వైయస్సార్ మెమోరియల్ పార్క్ ను, నేషనల్ హైవే రోడ్ పై పడ్డ గుంతలను కడప నగర మేయర్ పాక సురేష్ మార్నింగ్ విజిట్ లో భాగంగా సోమవారం డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి నగరపాలక సంస్థ అధికారులు,నేషనల్ హైవే అధికారులు , ఆర్ అండ్ బి అధికారులతో కలిసి సమీక్షించారు.వైస్సార్ మెమోరియల్ పార్క్ నందు దివంగత మహానేత క్రీ . శే వైస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం పైకి ఎక్కు స్టెప్స్ కు సపోర్ట్ దెబ్బ తినందున వెంటనే సపోర్ట్ స్టాండ్, పార్క్ సుందరీకరణ పనులను చేపట్టాలని నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. కడప – తిరుపతి హైవే రోడ్డు నందు ఏర్పడిన గుంతల వలన వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందని యాక్సిడెంట్ లు జరగకుండా ఉండేందుకు వెంటనే ప్యాచ్ వర్క్ లను పూర్తి చేయాలని మేయర్ పాక సురేష్ అధికారులను ఆదేశించారు. మద్రాస్ రోడ్ పాత సుశాంత్ మోటల్ వద్ద ఉన్న డ్రైనేజీ పూడికలను త్వరగా తీయించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్పొరేటర్ బాలస్వామి రెడ్డి , రెడ్డయ్య ,4వ డివిజన్ ఇంచార్జ్ ఆర్ వి రమణ, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు వినోద్ 2వ డివిజన్ ఇంచార్జ్ సుబ్బారెడ్డి ,3వ డివిజన్ ఇన్చార్జులు నజీర్ , బుజ్జి , తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్‌లో కలసపాడు మండల రైతులు



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కడప జిల్లా కలెక్టర్ కు గ్రీవెన్స్ లో తెలుగు రైతు జిల్లా ఉపాధ్యక్షుడు కలసపాడు మండలం చెందిన పామూరు బాలి రెడ్డి, కలసపాడు టీడీపీ యువ నాయకుడు చంద్రగిరి ప్రహల్లాద రెడ్డి ఆధ్వర్యంలో రైతుల సమస్యల గురించి కడప జిల్లా కలెక్టర్ కు వివరించడం జరిగింది . ఆయన కూడా సానుకూలంగా స్పందించి అతి త్వరలో ఈ సమస్యకు పరిష్కారము చూపిస్తామని హామీ ఇచ్చినారు..
కలసపాడు మండలం రాజుపాలెం మరియు మల్లువారి పల్లె రైతులు గత 50 సంవత్సరాలనుండి సాగు చేసుకుంటున్న పేద రైతుల భూములపై కలసపాడు మండల తహసీల్దార్ నోటీసు ఇవ్వడం వలన సుమారు 60 మంది రైతులకు ఉపాధి కోల్పోయే ప్రమాదం వుంది. దీనిపై కలెక్టర్ విచారణ జరిపించి ఎప్పటి నుంచో సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వమని కోరడమైనది. వారు తెలిపారు.

# ఎస్బిఐ ద్వారా రైతులకు చేయూత

## రైతులు బ్యాంకులను సద్వినియోగం చేసుకోవాలి

## ఎస్బిఐ చీఫ్ మేనేజర్ నరేంద్ర




**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వివిధ రుణాల ద్వారా రైతులకు చేయూత అందిస్తుందని రంగసముద్రం ఎస్బిఐ చీఫ్ మేనేజర్ నరేంద్ర పేర్కొన్నారు. జాతీయ రైతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రంగసముద్రం సౌజన్యంతో రైతులకు ఎస్బిఐ అందించే రుణాలపై పోరుమామిళ్ల మండలం అక్కల్ రెడ్డి పల్లె పంచాయతీ పరిధిలోని వెంకటాపురం గ్రామంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చీఫ్ నరేంద్ర మాట్లాడుతూ డ్రిప్, రెయిన్ గన్, స్ప్రింకర్లు, పాల ఉత్పత్తి, డైరీ వంటి రకరకాల రుణాలు తన బ్యాంకు అందిస్తుందన్నారు.ఆధునిక సాంకేతికతను వినియోగించి లాభదాయకమైన వ్యవసాయం చేయడానికి రైతులకు తమ సంస్థ రుణాలు అందిస్తుందని, వాటికి ప్రభుత్వం నుండి సబ్సిడీ వస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.పూర్తి వివరాలకు స్థానిక ఎస్బిఐ బ్రాంచ్ ను సంప్రదించాలని ఆయన కోరారు. అనంతరం బ్యాంక్ అధికారులు, రైతుల సందేహాలను నివృత్తి చేయడం తో పాటు పలు సలహాలు, సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ నరేంద్ర, ఫీల్డ్ ఆఫీసర్లు పీరయ్య, హరికృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అమరజీవి త్యాగం, సమర్పణ వెలకట్టలేనివి

ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం, సమర్పణలు వెలకట్ట లేనివని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర అన్నారు. సోమ వారం పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గాంధీజీ సిద్ధాంతాలైన సత్యం, అహింసలకు జీవితాంతం కట్టుబడిన మహనీయుడు అమరజీవి అని కొనియాడారు. బాషా ప్రయు క్త రాష్ట్రాల ఏర్పాటు, సామాజిక సమస్యల పరిష్కారంలో ఆయన పాత్ర మహోన్న తమైందని వెల్లడించారు. అలాగే విధ్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజే తలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డా.ఓబుల్ రెడ్డి, డా.మల్లేశ్వరమ్మ, అధ్యాపకులు డా.శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి వేడుకలు



**మైదుకూరు, మేజర్‌న్యూస్:** అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళి ఆర్యవైశ్య సభ సభ్యులు మార్కెట్ సర్కిల్లోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి వేరు చేసి తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఇవ్వాలని ఆయన సాగించిన మహ త్తర పోరాటం మరువలేనిది. తెలుగువారి ప్రతిష్ట కోసం ప్రాణత్యాగం చేసి అమరు డైన ఆయన కీర్తి ఆచంద్రతారార్కం నిలుస్తుందనడంలో సందేహం లేదు. త్యాగమూ ర్తుల జీవితాలను మనం ఆదర్శంగా తీసుకోవాలి. వారు చూపిన బాటలో నడవాలి. అదే వారికి మనమిచ్చే నిజమైన నివాళి. త్యాగధనుడైన పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో ప్రతి తెలుగువాడు ముందుకు సాగాలి. ప్రగతి సాధించాలి.మహాత్మ గాంధీ బోధిం చిన, సత్యం అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు అని కొనియాడారు. ఇందులో ఆర్యవైశ్య సభ అధ్యక్షులు శ్రీ బల్లాని చెన్నకేశవ ప్రసాద్ ఉపాధ్యక్షులు పబ్బతి గోపాల్, దొంతు సుబ్బయ్య, కోశాధికారి దరిశ శ్రీనివాసులు, కటకం వెంకటసుబ్బయ్య ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షు లు పుట్టా సాయిరాం, మాలెపాటి అభిరామ్, కరమలపూటి రాజా, ధనపాల రవీంద్ర, ప్రజలు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఖాజీపేటలో ఘనంగా శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి




**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కోసం అమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి, మహనీ యుడు శ్రీ పొట్టి శ్రీరాములు గారి 73వ వర్ధంతిని ఖాజీపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఖాజీపేట కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ పొట్టి శ్రీరాములు గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా షేక్ హాజీ గౌస్ మాట్లాడుతూ ఆంధ్రులకు మాతృభాష గౌరవం కల్పించి ప్రత్యేక రాష్ట్ర సాధనకు కారణమైన మహాపురుషుడు శ్రీ పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ వంటి ఆశయాలను తన జీవితాంతం ఆచరించి సమాజ హితానికి కృషి చేసిన మహనీయుడిగా ఆయన చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఓబుల్ రెడ్డి, కే. జోసెఫ్, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం

– తహసీల్దార్ వై. సంజీవరెడ్డి – ఎంపీడీఓ జె. సుబ్బారెడ్డి

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని తహసిల్దార్ సంజీవరెడ్డి, ఎంపీడీవో సుబ్బారెడ్డి లు మండల అధికారులను ఆదేశించారు. సోమవారం తహసిల్దార్ కార్యా లయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ సంజీవరెడ్డి, ఎంపీ డీఓ సుబ్బారెడ్డి, వివిధ శాఖల మండల అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి, సుబ్బారెడ్డి లు మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థా యికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరిం చాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహిం చాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంప కుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీల ను పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు మండల అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి.మండల అధికారులు మీకు వచ్చిన



అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జిలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులకు తెలిపారు.అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, ఉపాధి హామీ ఏపీవో లక్ష్మీ నారాయణ, ఐసిడిఎస్ సూపర్వై జర్ సౌజన్య, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యూనిఫైడ్ సర్వేకు పురపాలక ప్రజలందరూ సహకరించాలి

మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** యూనిఫైడ్ సర్వేకు పురపాలక ప్రజలందరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యూనిఫైడ్ సర్వే ప్రారంభం కాబోతుందని ఈ సర్వే ద్వారా ప్రజల నుండి సమగ్ర కుటుంబ, ఆర్థిక, సామాజిక, విద్యా మరియు ఉద్యోగ సంబంధ సమాచారం సేకరించే విధముగా ఈ సర్వేను ప్రభుత్వం రూపకల్పన చేశారన్నారు.సుమారు నెల రోజులపాటు మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి గడపకు వెళ్లి ఆ కుటుంబంలోని ప్రతి వ్యక్తి యొక్క సమాచారాన్ని సేకరించి వారికి ఈకెవైసి ద్వారా సర్వే చేయవలసి ఉంటుంది సిబ్బందికి తెలిపారు. ఈ సర్వే ప్రభుత్వం నుంచి అందే పథకాలు మరియు ఇతర ప్రయోజనాల కొరకు ఉపయోగపడునని తెలియజేయడమైనదని తెలిపారు కావున బద్వేల్ పురపాలక సంఘంలోని ప్రజలందరూ కూడా ఈ సర్వేకి సహకరించవలసినదిగా కోరడమైనదని మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముని సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంజనేయనగర్‌లో ఆక్రమణలను తొలగించిన మునిసిపల్ సిబ్బంది



**బద్వేల్, మేజర్‌న్యూస్:** బద్వేలు పురపాలక సంఘ పరిధిలోని అంజనేయనగర్‌లో గల సందు రస్తాలలో నిర్మించబడిన ఆక్రమ ణలను గుర్తించి మున్సిపల్ కమి షనర్ నరసింహారెడ్డి ఆదేశాల మేం ˇకు సోమవారం ఆక్రమణలు తొల గించిన మున్సిపల్ సిబ్బంది ఈ సందర్భంగా కమిషనర్ నర సింహారెడ్డి మాట్లాడుతూ బద్వేలు పుర ప్రజలకు తెలియజేయునది ఏమనగా, ఎవరు సందు రస్తాలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టియు న్నారో వారు తక్షణమే సంబంధిత ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగిం చుకోవలసినదిగా తెలియజేయడమైనది. లేనిచో ఎటువంటి నోటీసులు గాని, హెచ్చరికలు గాని జారీ చేయకనే ఆక్రమణలు తొలగించబడునని అధికా రులు హెచ్చరించారు.అదేవిధంగా, బద్వేలు పుర ప్రజలు సందు రస్తా ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించి, పరిశుభ్రత పనులు మరియు మురుగు నీటి పారుదల సజావుగా జరిగేందుకు పురపాలక సంఘానికి సహకరించవలసినదిగా కోరడమైనది.

## అఖిల భారత రెడ్డి సంఘం రాస్తా కార్యదర్శులుగా నారుశివనాగిరెడ్డి కొత్త భానుశేఖర్ రెడ్డి, దుంపల ఓబుల్ రెడ్డిల నియామకం

ఏబిఆర్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి



దువ్వూరు, మేజర్‌న్యూస్ : అఖిల భారతరెడ్డి సంఘము రాష్ట్ర కార్యదర్శులుగా నారు శివ నాగిరెడ్డి, కొత్త భాను శేఖర్ రెడ్డి, దుంపల ఓబుల్ రెడ్డి లను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి కి చెందిన నారు శివ నాగిరెడ్డి, విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం సిటీకి చెందిన కొత్త భాను శేఖర్ రెడ్డి, వైయస్సార్ కడప జిల్లా, కడప టౌన్ కు చెందిన దుంపల ఓబుల్ రెడ్డి లను అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర కార్యదర్శులుగా నియామకం జరిగినట్లు తెలిపారు. పదవులు పొందిన వారికి అఖిల భారత రెడ్డి సంఘము తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు అని తెలిపారు. మీ నాయకత్వంలో రెడ్డి యువత, మహిళాలు ఐక్యంగా ముందుకు సాగి, సమాజాభివృద్ధి దిశగా మరింత కృషి చేస్తారని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాము.రెడ్డి సమాజం ఐక్యమే మన బలం మీ సేవా ప్రయాణం విజయవంతం కావాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాము అయన తెలిపారు.

## వరి లో అధిక దిగుబడినిచ్చే రకం పై క్షేత్ర దినోత్సవం




**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్:** ఖాజీ పేట మండలం చెము ళ్లపల్లి గ్రామంలో సో మవారం కె.వి.కె, ఉ టుకూరు ఆధ్వర్యంలో వరి పంటపై క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం లో భాగంగా క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామానికి చెందిన వై. బ్రహ్మయ్య గారి పొలంలో జరిగింది. ఈ సందర్భంగా కె.వి.కె కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ కే. అంకయ్య కుమార్ మాట్లాడుతూ, ఎన్.ఎల్.ఆర్ 40054 (నెల్లూరు సుగంధాలు) అనే వరి రకం అగ్గి తెగు లు, దోమ, ఉల్లి కోడు వంటి తెగుళ్లను తట్టుకునే సామర్థ్యం కలిగి ఉంద న్నారు. ఇది అన్ని కాలాలకు అనువైన, బాస్మతి వాసన కలిగిన సన్నగింజ రకమని వివరించారు. ఈ రకం వరిని పంట వేసిన 120%-%130 రోజులలో కోతకు సిద్ధమవుతుందని, తక్కువ నత్రజని ఉన్న నేలల్లో కూడా అధిక దిగుబడినిచ్చే పడిపోని పొట్టి రకమని తెలిపారు. ఎకరాకు సుమారు 2.8 నుంచి 3 టన్నుల వరకు దిగుబడి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా ఉన్న ఈ రకాన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కె.వి.కె శాస్త్రవేత్తలు డాక్టర్ వి. శిల్పకళ, ఎస్. మానస, మండల వ్యవసాయ అధికారి నాగర్చున, విఏయే చరణ్‌తో పాటు గ్రామ రైతులు పాల్గొని వరి రకం విశేషాలను తెలుసుకున్నారు.

# మన శంకరవరప్రసాద్ మూవీ టీంతో విష్ణువర్ధన్ రెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబోలో వస్తున్న కొత్త సినిమా మన శంకరవరప్రసాద్ గారు టీంతో స్థానిక పంచాయతీ మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి కలిశారు. సినిమా జనవరి 12,2026న సంక్రాంతికి విడుదల కానుంది. ఈ సందర్భంగా సినిమా టీం ప్రమోషన్ లో భాగంగా వేంపల్లెకు చెందిన మాజీ సర్పంచ్ సింగారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, సినిమా టీం సభ్యులను కలిశారు. హీరో మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు అనిల్ రావిపూడితో పాటు విశ్రాంత పోలీస్ అధికారి లక్ష్మీ నారాయణ(ఏఎస్పీ) లను కలిసి అభినందనలు తెలియజేశారు.

## ఆధార్ సేవలను వినియోగించుకోండి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులలోని ఆధార్ నమోదు కేంద్రాల నందు ఆధార్‌కు సంబంధించిన సేవలను విద్యార్థులు వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ రాముడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ ఒక విశిష్ట గుర్తింపు కార్డుగా ఉన్నందువల్ల ఈ ఆధార్ కార్డుతో ప్రజలు అనేక రకాలైన ప్రభుత్వ పథకాలు పొందుతున్నారన్నారు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో ఉన్న ఆధార్ కార్డులు ఇంకా చాలావరకు బయోమెట్రిక్ డాక్యుమెంట్స్ చేసిన పెండింగ్ ఉన్నందువల్ల ప్రభుత్వం ఉత్తర్వులు ప్రకారం ఆధార్ స్పెషల్ క్యాంపు సమయం వివరాలను ప్రకటించడం జరిగిందన్నారు 16 12 2025 నుండి 24 12 25 వరకు పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో నిర్దేశించిన విద్యా సంస్థల నందు ఆధార్ సేవలను వినియోగించుకోవాలన్నారు. 16 12 2025 నుండి 20 12 2025 వరకు నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు 18 12 2025 స్వామి వివేకానంద పాఠశాలలో. 22 12 2025 నుండి 24 12 2025 వరకు నివేదిత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోనూ ఆధార్ నమోదు కేంద్రాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## అక్కులుగారి పల్లి గ్రామంలో గ్రామ కమిటీలు నియామకం



**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని అక్కులుగారిపల్లె గ్రామంలో సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లింగాల మండల కన్వీనర్ బాబుల్ రెడ్డి మాట్లాడుతూ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి మరియు వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ అనుబంధ విభాగాల కమిటీలో పాల్గొన్నారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో తిరిగి వైఎస్ఆర్సిపి పార్టీని బలోపేతం చేసి మన అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని 2029లో సీఎం చేసే బాధ్యత మనం అందరిపైనా ఉందని ఆయన అన్నారు. బూత్ కమిటీ అధ్యక్షులు నాగేంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం కొనసాగుతున్న గ్రామ కమిటీ నియామకాలలో పార్టీ మరింత బలపడాలంటే, రానున్న స్థానిక ఎన్నికల్లో పట్టు సాధించాలంటే బలమైన, పార్టీకి కష్టపడిన కార్యకర్తలను కమిటీల్లో నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్ రెడ్డి మండల నాయకులు గంగాధర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, మరికొందరు నాయకులు కార్యకర్తలు మహిళలు, పాల్గొన్నారు.

# ధనుర్మాసం మహావిష్ణువుకు అత్యంత ప్రీతికరం

## నేటి నుండి ధనుర్మాసం ప్రారంభం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ధనుర్మాసము ఒక విశిష్టమైన మాసము (నెల). కాలాన్ని కొలిచేందుకు మనం అనేక కొలమానాల్ని వాడతాము. వాటిలో చాంద్రమాన, సౌరమానాలు ముఖ్యమైనవి. చంద్రుడు ఏ నక్షత్రంలో ఉంటే దానిని బట్టి చాంద్రమానం లెక్కిస్తారు. సూర్యుడు ఒక్కో రాశిని దాటడాన్ని బట్టి సౌరమానాన్ని లెక్కిస్తారు. సూర్యుడు ధనస్సురాశిలో ప్రవేశించిన సమయం ధనుస్సంక్రమణం . కాగా ధనస్సులో సూర్యుడుండే కాలము ధనుర్మాసము అంటారు. మానవులకు ఒకసంవత్సరం దేవతలకు ఒకరోజు అంటారు . ఈలెక్కన ఉత్తరాయణం రాత్రి , దక్షిణాయనం పగలుగా భావించబడుతోంది . సూర్యుడు కర్కటకరాశిలో ప్రవేశించుట కర్కాటక సంక్రమణం అంటారు . అక్కడనుండి దక్షిణాయనం ప్రారంభం . అనగా . . . ఇది రాత్రి కాలం . మకరరాశిలో ప్రవేశించు సమయం మకరసంక్రమణం ఇక్కడినుండి ఉత్తరాయణం . అనగా . . . పగలుగా భావన . ఇలా భావించినప్పుడు . . . దక్షిణాయనమునకు చివరిది, ఉత్తరాయణమునకు ముందుది ఐన ధనుర్మాసం ప్రాతఃకాలమువలె పవిత్రమైనది. సాత్వికమైన ఆరాధనలకు ప్రధానమైనది . కనుక సత్వగుణ ప్రధానమైన విష్ణువును ఈనెలలో ఆరాధిస్తారు . . . ఈ నెల విష్ణుమూర్తికి ప్రీతికరమైనది. గోదాదేవి కథ ఈ మాసమునకు సంబంధించినదే. సూర్యుడు ధనూరాశిలో ప్రవేశించడాన్ని 'పండుగ నెలపట్టడం' అనికూడా అంటారు. ఈ నెల రోజులూ ఇంటి ముందు పండుగ హడావుడిని గుర్తు చేస్తూ నాలుగు వీధుల చిహ్నంగా ముగ్గును తీర్చిదిద్దుతారు. అయితే ఈ ధనుర్మాసం సౌరమానానికి సంబంధించింది. కానీ మనం (తెలుగు వారం) చాంద్రమాన అనుయాయులం. దీనికి గుర్తుగా ఈ ముగ్గు మధ్యలో చంద్రుని తీర్చిదిద్దుతారు. సూర్యుడు ధనుస్సు రాశిలో ప్రవేశించి మకర సంక్రమణం (జనవరి 14) వరకు కొనసాగే భక్తి పాశానికి ప్రతీకగా నిలిచిపోయే 30 రోజుల ధనుర్మాసం మంగళవారం మధ్యాహ్నం 12–57 నిముషాల నుంచి ప్రారంభమవుతుంది. మార్గళి మాసంగా పిలిచే ఈ మాసం విశిష్టాద్వైత సాంప్రదాయ పరులకు, శ్రీవైష్ణవులకు విశిష్టమైంది. ఆండాళ్, రంగనాయకి, శూడి కొడుత్త నాచ్చియార్, ఆముక్తమాల్యదగా పిలుచుకునే గోదాదేవి భక్తితో పూజించి రంగనా?థుడిని భర్తగా పొంది, 12 మంది ఆళ్వారులలో స్థానం సంపాదించుకుంది. ఆమె పాడిన 30 తమిళ పాశురాలు (కీర్తనలు) ఎంతో ప్రాచుర్యం చెందాయి. భక్తురాలైన ఆమె ఆచరించిన వ్రతాన్నే గోదా, శ్రీ, మార్గళి, కాత్యాయని వ్రతమని పిలుస్తారు.

**ధనుర్మాసం పూజించాల్సిన దైవం**

ధనుర్మాసంలో మొదటి 15 రోజులు విష్ణుమూర్తిని పూజించి నైవేద్యంగా పులగం ... చెక్కరపొంగలిని, చివరి 15 రోజులు దధ్యోజనం ( పెరుగన్నం) సమర్పించాలి. ఈ నెల అంతా పొద్దున్నే ఇంటి ముందు ఆవుపేడను కలిపిన నీటిని చల్లి బియ్యపుపిండితో అందమైన ముగ్గులు పెట్టి... ముగ్గుల మధ్యలో ఆవు పేడతో చేసి, పసుపు, కుంకుమలు, వివిధ పూలను అలంకరించిన గొబ్బిళ్ళను ఉంచాలి. ఈ విధంగా చేయడం వల్ల కన్యకు మంచి భర్త లభిస్తాడు, సౌభాగ్యం కలకాలం వర్ధిల్లుతుంది అని నమ్మకం. ప్రత్యక్ష భగవానుడైన శ్రీసూర్యభగవానుడు మేషరాశి మొదలు పన్నెండు రాశులలో సంచరిస్తుంటాడు. ద్వాదశాత్ముడైన ఆదిత్యుడు, తన దివ్యయాత్రలో ధనస్సు రాశిలోనికి ప్రవేశిస్తూనే "ధనుర్మాసం" ప్రారంభమై, సూర్యుడు మకర రాశిలోనికి ప్రవేశించేంతవరకూ అంటే మకర సంక్రాంతి పర్వదినం ముందురోజు భోగి వరకు వుంటుంది.

**ధనుర్మాసం.. పూజా విధానం**

1. ధనుర్మాసం నెల రోజులు.. కార్తీకమాసంలో శివుడిని పూజించిన విధంగా.. వైష్ణవ సాంప్రదాయంలా విష్ణుమూర్తిని పూజిస్తూ.. ఈ నెలరోజుల పాటూ .. ధనుర్మాసవ్రతం.. ఆచరించాలి.
2. ధనుర్మాసం గురించి మొదట బ్రహ్మదేవుడు స్వయంగా నారద మహర్షికి వివరించినట్లు పురాణాల ద్వారా తెలుస్తుంది. ధనుర్మాస వ్రత ప్రస్తావన, మహాత్మ్యాలు బ్రహ్మాండ, భాగవత ఆదిత్యపురాణాల్లో, నారాయణ సంహితలో కనిపిస్తుంది.
3. ధనుర్మాసం వ్రతం చేయాలనుకునే వారు బంగారం లేదా వెండి లేకపోయినట్లయితే శక్తి మేరకు పంచలోహాలతోగానీ, రాగితో గానీ శ్రీమహావిష్ణువు విగ్రహాన్ని తయారు చేయించుకుని లేదా చిత్ర పటాన్ని పూజాపీఠంపై ప్రతిష్టించుకోవాలి.
4. విష్ణువును 'మధుసూదనుడు' అనే పేరుతో వ్యవహరించాలి.
5. ప్రతి రోజు సూర్యోదయానికి కంటే ఐదు ఘడియలు ముందుగా నిద్ర లేచి కాలకృత్యాలను పూర్తిచేసుకుని, తలస్నానం చేసి నిత్యపూజలు, సంధ్యావందనాలను ముగించి, తరువాత ధనుర్మాస వ్రతాన్ని ఆచరించాలి. మధుసూధనస్వామిని ఆవు పాలు, కొబ్బరి నీరు, పంచామృతాలతో అభిషేకించాలి.
6. అందుకోసం శంఖాన్ని ఉపయోగించడం శ్రేష్ఠం. శంఖంలో అభిషేక ద్రవ్యాలను ఒక్కొక్కదానినే నింపుకుని, అభిషేకం చేయాలని శాస్త్రవచనం.
7. తులసీ దళాలతోనూ, వివిధ రకాలైన పుష్పాలను ఉపయోగించి స్వామి వారిని అష్టోత్తర శతనామాలతోగానీ, సహస్రనామాలతోగానీ, పూజించాలి.
8. నైవేద్యంగా మొదటి పదిహేనురోజులూ చెక్కర పొంగలి ని గానీ, బియ్యం, పెసరపప్పు కలిపి వండిన 'పులగం'ను గానీ సమర్పించాలి. తర్వాత పదిహేను రోజులూ ..దధ్యోజనం.. నైవేద్యంగా సమర్పించాలి.
9. ధూప, దీప, దక్షిణ, తాంబూలాలతో మధుసూధన స్వామివారిని పూజించడంతో పాటూ బృందావనంలో తులసిని పూజించాలి.

ఈ మాసమంతా విష్ణుపురాణాన్ని, విష్ణుగాథలను చదువుతూగానీ, వింటూగానీ గడపడం, వైష్ణవాలయాలను దర్శించడం చేయాలి. ఈ విధంగా ప్రతిరోజు ధనుర్మాసం మొత్తం ధనుర్మాస వ్రతాన్ని ఆచరించడం శ్రేష్ఠం. నెలరోజుల పాటూ చేయలేనివారు 15 రోజులుగానీ, 8 రోజులుగానీ, 6 రోజులుగానీ, 4 రోజులుగానీ, లేదంటే కనీసం ఒక్కరోజు అయిన ఆచరించాలని పండితులు చెబుతున్నారు.

# డిసెంబర్ 21న యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్‌ను జయప్రదం చేయండి


## యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ పిలుపు



**కాశినాయన మేజర్‌న్యూస్ :** నేటి విద్యా వ్యవస్థపై డిసెంబర్ 21వ తేదీ మైదుకూరులో జరిగే యుటిఎఫ్ 45వ జిల్లా కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు, మాదన విజయ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం నర్సాపురం లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని చిన్న చూపు చూస్తున్నాయని ఆరోపించారు. అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేసే సాకుతో ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా ప్రైవేటీకరిస్తూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయచూస్తున్నదని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ సంపన్న వర్గాలకే విద్య అందుబాటులో ఉండేలా చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం సంస్కరణల పేరుతో విద్యారంగాన్ని ప్రైవేటీకరించేందుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. పాలకవర్గాలు ప్రణాళిక బద్ధంగా ప్రభుత్వ విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి క్రమేపి తప్పుకుంటున్నారన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే తమ ధ్యేయమని ఆర్భాటంగా ప్రకటించుకున్న కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయులను నిరంతరం బోధనేతర కార్యక్రమాలలో భాగస్వాములను చేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందకుండా చేస్తున్నారన్నారు. తద్వారా ప్రభుత్వ విద్యారంగాన్ని సంక్షోభంలోకి నెట్టేందుకు కారకులవుతున్నారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షపాతిగా ఉంటామని, ఉద్యోగుల అన్ని రకాల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని విస్మరించిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యోగులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామని చెప్పిన కూటమి పెద్దలు, పిఆర్సీ గడువు ముగిసి రెండున్నర ఏళ్ళవుతున్నా 12వ పిఆర్సీని అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలను చెల్లించడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన 25 వేల కోట్ల రూపాయల బకాయిల చెల్లింపుకు సత్వర చర్యలను చేపట్టాలని డిమాండ్ చేశారు. పెండింగ్ డిఎ లను చెల్లించాలని, ఉపాధ్యాయులకు ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపి సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్షను నిర్వహించాలనే ఆలోచనను విరమించుకోవాలని, సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని ఆయన కోరారు. ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవనభృతి సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం పై పోరాటాన్ని రూపొందించేందుకు డిసెంబర్ 21వ తేదీ మైదుకూరులోని డిసిఎల్ ఫంక్షన్ హాలు జిల్లా కౌన్సిల్ సమావేశాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేరోజు ఉదయం 9 గంటలకు ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుండి డిసిఎల్ ఫంక్షన్ హాలు వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం ప్రతినిధుల సభ నిర్వహిస్తామన్నారు. ఈ కౌన్సిల్ సమావేశాలలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి కె.జోజయ్య కాశినాయన మండల అధ్యక్షులు బి.భాస్కర్ రెడ్డి, మండల నాయకులు హనుమేష్, బాలయ్య, మున్వర్ భాష, హుస్సేన్ పీరా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయండి

## యూటీఎఫ్ పిలుపు



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** ఈనెల 21న మైదుకూరులో జరగబోవు జిల్లా కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా,జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు తెలిపారు.సోమవారం చెన్నూరు మండల విద్యా వనరుల కేంద్రంలో కౌన్సిల్ సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అయినా సమస్యల పరిష్కారంలో సాచివేత ధోరణి ప్రదర్శిస్తున్నదని తెలిపారు.బోధ నేతర పనుల నుండి ఉపాధ్యాయులను దూరం చేయాలని,పిఆర్సి,డిఏ బకాయిలు చెల్లించాలని, 30% మధ్యంతర భృతిని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ లతో పాటు సుదీర్ఘంగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం కొరకు కౌన్సిల్లో తగు కార్యాచరణ తీసుకుంటామని తెలిపారు.కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయడానికి జిల్లాలోని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగిరెడ్డి, సహాధ్యక్షులు పార్థసారథి, నాయకులు శివప్రసాద్, జయరాజు,ఏల్లేశ్వరావు, వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలు

**చెన్నూరు, మేజర్‌న్యూస్:** చెన్నూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇర్కాన్ సర్కిల్ హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి.పోలీసుల కథనం ప్రకారం, అలంఖాన్‌పల్లి గ్రామానికి చెందిన దేవాంగుల వెంకటసుబ్బయ్య (70) ఆదివారం సాయంత్రం సుమారు ఐదు గంటల సమయంలో ఇర్కాన్ సర్కిల్ దాటిన తర్వాత హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్ద రోడ్డు క్రాస్ చేస్తుండగా, కడప వైపు నుంచి అతివేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఆయనను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో వెంకటసుబ్బయ్యకు రక్తగాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు.ప్రమాదం జరిగిన వెంటనే గాయపడిన వెంకటసుబ్బయ్యను చికిత్స నిమిత్తం కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించగా అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం తిరుపతి రమాదేవి ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు సమాచారం.ఈ ఘటనపై వెంకటసుబ్బయ్య మేనల్లుడు రామయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెన్నూరు పోలీసులు తెలిపారు.

## మరింత కసిగా.. వైసిపి ఓటమే ధ్యేయంగా పని చేస్తాం


### టిడిపి నేత రఘునాథ్ రెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** ఇకనుంచి తెలుగుదేశం పార్టీ కోసం మరింత కసిగా పని చేస్తామని, వైసీపీ ఓటమే ధ్యేయంగా పనిచేస్తామని టిడిపి సీనియర్ నాయకుడు, వేంపల్లె మండల పరిశీలకుడు అజ్జుగట్టు రఘునాథ్ రెడ్డి వెల్లడించారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేంపల్లె మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున వైసిపిని వీడి టిడిపిలోకి చేరికపై జీర్ణించుకోలేని స్థితిలో వైసిపి నేతలు ఉన్నారన్నారు. తమ పార్టీ బలహీన పడడం కాదు, ముందు మీ పార్టీ పులివెందుల నియోజకవర్గంలో బలహీన పడుతోందని, ఆ భయంతో డిఫెన్స్ లో పడ్డారని ధ్వజమెత్తారు. ఈనెల 17న భారీ సంఖ్యలో వైసిపి నుంచి టిడిపిలోకి చేరికలు ఉన్నాయని, దమ్ముంటే వేంపల్లెలోని ఇళ్లకు తాళాలు వేయించగలరా? అని సవాల్ విసిరారు. అమ్మగారిపల్లి గ్రామంలో అడ్వకేట్ వెన్నపూస ఈశ్వర్ రెడ్డి, కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు పార్టీ చేరికపై వెళ్లామన్నారు. అయితే ఈ విషయంపై వైసిపి నేత వ్యాఖ్యలు శోచనీయం అని, ముఖ్యంగా 4, 5 సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఆ నేత వేంపల్లెకు కూతవేటు దూరంలో ఉన్నా అమ్మగారిపల్లి గ్రామంలో ఎన్ని కుటుంబాలు ఉన్నాయి, ఎంత మంది ఓటర్లు ఉన్నారని తెలుసుకో కుండా మాట్లాడడం అర్ధరహితమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామమునిరెడ్డి, షబ్బీర్, వీరభద్ర, వేమాకుమార్, మోండోడు గౌస్, డక్కారమేష్, మహమ్మద్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు కాకపోతే తొలగింపులు ఎందుకు చేపట్టారు

## నేషనల్ హైవే అధికారుల తీరుపై మండిపడ్డ ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్




చెన్నూరు, మేజర్‌న్యూస్: జాతీయ రహదారి చెన్నూరు కొత్త రోడ్డుపై చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులు సర్వీస్ రోడ్లు, డ్రైనేజీ,బస్ షెల్టర్లు,అలాగే కేసీ కెనాల్ పై జాతీయ రహదారికి ఇరువైపులా బ్రిడ్జిలు,వంటి అసం పూర్తి పనులు చేపట్టేందుకు వాటిని సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావడానికి ఎన్ని రోజులు పడుతుందని ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ నేషనల్ హైవే అధికారులను ప్రశ్నించారు.వాళ్లు ఇచ్చిన సమాధానానికి ఎంపీపీ తో పాటు సభ మొత్తం నివ్వెర పోయింది.పనులు చేపట్టేందుకు ఎస్టిమేషన్ వేసి ఢిల్లీకి నివేదికలు పంపామని వారు అనుమతిస్తే పనులు చేపడతామని దీనికి సంబంధించి దాదాపు సంవత్సరం కాలం పడుతుందని చెప్పడంతో ఎంపీపీతో పాటు సభ మొత్తం నివ్వెర పోయింది. అలాంటప్పుడు రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణాలను ఎందుకు తొలగించారని ప్రశ్నించగా బ్రహ్మ సాగరం నుండి కొప్పర్తి ఇండస్ట్రియల్ కు నీళ్లు తీసుకెళ్లేందుకు పైపులైన్ పనులు చేపట్టడం జరుగుతుందని దాని కొరకే రోడ్డుకు ఇరువైపులా దుకాణాలను తొలగించడం జరిగిందని వారు నిర్లక్ష్యమైన సమాధానం ఇవ్వడం జరిగింది. సోమవారం మండల ప్రజా పరిషత్ సబా భవనంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నేషనల్ హైవే అధికారులను ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ చెన్నూరు కొత్త రోడ్డు వద్దగల అసంపూర్తిగా ఉన్నటువంటి పనులపై హైవే అధికారులను ప్రశ్నించారు.దీనికి వారిచ్చిన నిర్లక్ష్య సమాధానానికి ఎంపీపీ మండిపడ్డారు.గత పదహైదు సంవత్సరాల నుండి జాతీయ రహదారి కొత్త రోడ్డుపై ఉన్న అసంపూర్తి పనులను చేపట్టాలని అటు ప్రజలు ఇటు ప్రజాప్రతినిధులు నేషనల్ హైవే అధికారులు దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ వారు పట్టించుకున్న పాపాన పోలేదని ఇప్పుడు కొప్పర్తి ఇండస్ట్రియల్ కొరకు పైపులైన్ పనులు ఆగ మేఘాల మీద చేపట్టడం జరుగుతున్నదని దీని కొరకు కొత్తరోడ్డు ఇరువైపులా ఉన్న దుకాణాలను ధ్వంసం చేయడం ఎంతవరకు సబబు అని ఇది చిరు వ్యాపారుల పొట్ట కొట్టడం కాదా అంటూ ఆయన నేషనల్ హైవే అధికారులు తీరుపై మండిపడ్డారు.సర్వీస్ రోడ్లు, డ్రైనేజీలు,బస్ షెల్టర్లు,కేసీ కెనాలపై చేపట్టవలసిన చిన్న పాటి బ్రిడ్జిలు ఇలా అనేక సమస్యలు ఉంటే అవన్నీ తుంగలో తొక్కి ఇలా ఇష్టానుసారం పేద ప్రజల కడుపు కొట్టడం మంచిది కాదన్నారు. ఎంపీపీ మాట్లాడుతుండగానే నేషనల్ హైవే అధికారులు ఎలాంటి సమాధానం ఇవ్వకుండా వెళ్లిపోవడం కోస మెరుపు.ఇలాగే కొనసాగితే ప్రజా ప్రతినిధుల మంత ఏకమై ప్రజల పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.అలాగే హౌసింగ్ ఏఈతో మాట్లాడుతూ కనపర్తి లే అవుట్ లో పేద ప్రజలకు అప్పటి ప్రభుత్వం1000 గృహాలు మంజూరు చేస్తే వాటిని సకాలంలో పూర్తి చేసి పేద ప్రజలకు అందించాల్సి ఉండగా ఇంకా ఆ గృహాలు అసంపూర్తిగా ఉన్నాయని వాటిని వెంటనే పూర్తి చేసి పేద ప్రజలకు అందించాలని చెప్పగా హౌసింగ్ ఏఈ మాట్లాడుతూ కనపర్తి లేఔట్ లోని ప్రభుత్వ పక్క గృహాలు వివిధ దశలలో ఉన్నాయని లబ్ధిదారులు కూడా సహకరిస్తే సకాలంలో కాంట్రాక్టర్ పూర్తి చేసి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.పల్లెల్లోని పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు పీహెచ్సి వైద్యశాలను కొండపేట గ్రామంలో నిర్మించేందుకు అధికారులు సహకరించాలని ఆ దిశగా వారు ప్రయత్నాలు చేయాలని ఆయన కోరారు. మండలంలోని అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేసినప్పుడే ప్రజలకు మంచి చేయగలమని అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి ఎక్కడ ఏ సమస్యలు ఉన్నాయో వాటన్నిటిని కూడా పరిశీలించి వాటిని సకాలంలో పూర్తి చేసేందుకు తమ వంతు కృషి చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తాహాశిల్దార్ సరస్వతి,ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు,సింగిల్ విండో అధ్యక్షులు ముండ్ల శ్రీనివాసులు రెడ్డి,కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ తాడిగొట్ల వెంకటసుబ్బారెడ్డి,డిప్యూటీ ఎంపీడీవో రామ్మోహన్ రెడ్డి, హౌసింగ్ ఏఈ మేనీల్,ట్రాన్స్కో ఏ ఈ రామలింగారెడ్డి,మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి, ఎంఈఓ-2 సునీత,ఏపీవో, వెలుగు ఏపీఎం వెంకటేష్, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామ కమిటీలతోనే పార్టీ బలోపేతం


## 21వ వార్డులో గ్రామ కమిటీ సమావేశం



పులివెందుల మేజర్ న్యూస్ : గ్రామ కమిటీలతోనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాద్ లు అన్నారు. సోమవారం పులివెందుల పట్టణంలోని 21వ వార్డులో కౌన్సిలర్ కోడి రమణ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కడప ఎంపీ వైస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కమిటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం చేసే విధంగా కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కూడా మున్సిపాలిటీ నీ వైఎస్ఆర్సిపి పార్టీ కైవసం చేసుకుని విధంగా కార్యకర్తలు పార్టీ కోసం కష్టపడి పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చంద్రమౌళి మాజీ నూర్ భాషా సంఘం అధ్యక్షుడు రసూల్ కనక రాజేష్ రామచంద్రారెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పాత కడపలో ధనురాశి పూజలు ప్రారంభం

## శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు



కడప, మేజర్‌న్యూస్ : నేడు మధ్యాహ్నం 12 గంటల 55 నిమిషాలకు సూర్యుడు ధనురాశిలోకి ప్రవేశించడంతో ధనురాశ్యం ప్రారంభమవుతుందని, ఈ సందర్భంగా పాత కడపలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవస్థానంలో ధనురాశి పూజలు నేటి మధ్యాహ్నం నుంచే ప్రారంభమవుతున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమన్ మయూరం పార్థసారథి తెలిపారు, ఈ నెల 17వ తేదీ నుంచి ప్రతిరోజూ ఉదయం 5 గంటలలోపే ధనురాశి పూజలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు, ధనురాశి పూజలలో భాగంగా ప్రత్యేక రోజుల్లో భక్తుల కోసం విశేష కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు, అందులో భాగంగా 22వ తేదీన (7వ రోజు) భక్తులతో కలిసి వెన్న జిలకించే కార్యక్రమం, అలాగే 24వ తేదీన (9వ రోజు) కన్నెపిల్లలు, వివాహం కాని పురుషులు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు, విద్యా-వ్యాపారాభివృద్ధి కోరుకునే భక్తుల చేత దీపాలు వెలిగించే ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు వివరించారు, అలాగే 18వ రోజు గోదా అమ్మవారికి గాజులతో ప్రత్యేక అలంకరణ చేసి, ఆ గాజులను 19వ రోజు భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేస్తామని తెలిపారు, ఈ విధంగా ధనురాశి పూజల సందర్భంగా ప్రత్యేకత ఉన్న రోజుల్లో భక్తుల శ్రేయస్సు కోసం విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమన్ మయూరం పార్థసారథి వెల్లడించారు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని కోరారు..